# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 2 ❖ November 2020



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-28 Issue-2
November 2020

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana** (703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493

*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya** (203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852






TANA Mid-Atlantic Food Drive
18



తానా ఫౌండేషన్ విస్తృత సేవలు
14



తానా 'నారీ-సాహిత్యభేరీ' విజయటవంతం
26



TANA Cheyootha Scholarships Distribution
16



కళాకారులకి 'తానా' అండదండలు
28



బాలసాహిత్యం-తెలుగు భవితవ్యం' తానా చర్చాగోష్టి
30

# ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA Foundation Chairman Message ... 13
Grocery Donation in Tribal Villages of Vizianagaram District ... 15
పెన్సిల్వేనియాలో తానా ఫుడ్ డ్రైవ్ ... 19
అమెరికాలోని నిరుపేదలకు తానా సహాయం ... 20
TANA Kalasala ... 22
అవ్వకు ఆసరా ... 24
Viriah - Book Release Function ... 32
మంచి పుస్తకం-తానా బాలల సాహిత్య పోటీలు ప్రకటన ... 33

వంశీ పాలమూరిన జ్ఞాపకాలు
తూర్పుపాలెం మామాజీ ... 34
నివాళి
దేవిప్రియ
కవిత- జీవచలనం ... 40
జీడిగుంట రామచంద్రమూర్తి
కథ - పునరపి జననం ... 42
మెడికో శ్యాం కథలు ... 49
కోలుకుంటున్న టాలీవుడ్
- శ్రీ అట్లూరి & జలపతి ... 50
నివాళి
పి. శాంతసుందరి
అనువాద కథ - అప్పగింత ... 52
కొసరిపాటల కొసరాజు
- చంద్రహాస్ ... 58
TANA Matrimonials ... 67



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, అందరికీ థాంక్స్ గివింగ్ శుభాకాంక్షలు!

ఎంతో ఉత్కంఠగా జరిగిన అమెరికా ఎన్నికలు ముగిసాయి. కొత్త ప్రభుత్వం ప్రజా ప్రయోజక కార్యక్రమాలు చేబట్టి సుపరిపాలన అందజేస్తుందని ఆశిద్దాం.

ఈ నవంబరు నెలలో నలుగురు సాహితీమూర్తుల్ని కోల్పోయాము.

ప్రముఖ కవి దేవిప్రియ, తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలని హిందీ భాషలోకి అనువాదాలు చేసిన ప్రముఖ రచయిత్రి శాంతసుందరి, కథా నాటక నవలా రచయిత జీడిగుంట రామచంద్రమూర్తి, రేడియో టీవీ వంటి ప్రసార మాధ్యమాల ద్వారా అందరికీ పరిచయమున్న, వార్తలు చదివే ఏడిద గోపాలరావు వంటి ప్రముఖ సాహితీ వేత్తల మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు.

ఈ కరోనా కాలంలో పోయినవారికి నివాళులు అర్పించడానికి ఎవరూ స్వయంగా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాం. త్వరలోనే వ్యాక్సిన్ వచ్చి మామూలు స్థితి వస్తుందని ఆశావహంగానే వుంది.

ఈ సంచికలో పైన చెప్పిన సాహితీమూర్తుల రచనలు వారికి నివాళిగా ప్రచురించాము.

వచ్చే రెండు నెలల్లో కరోనా పెరిగే అవకాశాలు ఎక్కువని శాస్త్రజ్ఞుల అంచనా.

అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తూ ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.



Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

Member CREDAI

**INDU INFRA PROJECTS**

H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net



**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ థాంక్స్ గివింగ్ శుభాకాంక్షలు!

చూస్తూండగా ఏడాది చివరకి వచ్చేశాం. ఈ కోవిడ్ బారినుండి అతిత్వరలో బయటపతామని ఆశిస్తున్నాను. అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటే, కరోనా వ్యాప్తిని తగ్గించగలం. అది మనచేతుల్లోనే వుంది.

ఏటా నవంబరు 14న అమెరికాలో జరిగే బాలోత్సవంలో ఈసారి 2500 మంది పిల్లలు పాల్గొన్నారు. సుమారుగా 1.2 మిలియన్ల వీక్షకులు తానా వెబ్ సైట్‌లో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా జరిగిన 14 వివిధ పోటీల్లో విజేతలని మూడు లక్షల వీక్షకులు వెబ్ సైటులో వోటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది.

తానా పెళ్లిపందిరి అనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. అమెరికాలో పెళ్లి కావల్సిన పిల్లలు అందరూ అందులో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ వెబ్ సైట్ డిసెంబరు నెలలో విడుదల చేస్తాము.

అలాగే అమెరికాలో పిల్లలకి SAT/ACT పరీక్షలకి ఉచితంగా కోచింగ్ నిర్వహించాలన్నది మరో సంకల్పం. అది కూడా వచ్చే నెలలో చెయ్యాలన్న ప్రణాలికతో వున్నాము.

గత నెలలో ఎన్నో సాహితీ కార్యక్రమాలు ఆన్‌లైన్ జూమ్ ద్వారా నిర్వహించాము. ఎంతోమంది వీటిలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు. అందరికీ మా ధన్యవాదాలు.

నవంబర్, డిసెంబర్ నెలలంటేనే అమెరికాలో హాలిడే సీజన్ మొదలైనట్లే! మీరందరూ మీ కుటుంబాలతోనూ, స్నేహితులతోనూ ఆనందంగా ఈ శలవలు గడుపుతారని ఆశిస్తూ...

ధన్యవాదాలతో...

మీ
జయ్ తాళ్లూరి

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Suresh Kakarla**
*Appalachian*


**Anil. C. Uppalapati**
*Capital*


**Sambaiah Dodda**
*DFW*


**Satish Chundru**
*Mid-Atlantic*


**Vijay Krishna Chilmakur**
*Midwest*


**Koteswara Rao Kandukuri**
*New England*


**Raja Kasukurthi**
*New Jersey*


**Sumanth Ramsetti**
*New York*


**Kiran Duggirala**
*North*


**Saivinodh Thotakura**
*North Central*


**Devendra R Lavu**
*North West*


**Rajanikanth Kakarla**
*Northern CA*


**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*


**Naveen Kalagara**
*Rocky Mountains*


**Kiran Gogineni**
*South East*


**Sridhar Talluri**
*South Central*


**Murali Talluri**
*South West*


**Suresh C. Kandepu**
*Southern CA*

# **TANA** BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021



**Niranjan Srungavarapu**
*Chairman*



**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*



**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



నిరంజన్ శృంగవరపు

తానా ఫౌండేషన్ ఛైర్మన్

# వెలుగులు పంచే దివ్వెల పండుగ

దీపావళి... మనందరికీ పెద్ద పండుగ. దివ్వెల పండుగ కూడా. మనం ఒక్క దీపాన్ని వెలిగించే ప్రయత్నం చేస్తే చాలు. ఆ దీపమే కొన్ని వేల దీపాలకు దారి చూపిస్తుంది. దీపావళి పరమార్థం కూడా ఇదే. దీపం అంటే జ్ఞానస్వరూపం. అది ఉన్నచోట అజ్ఞానమనే పెనుచీకటి ఉండదు. అంటే చీకటి మీద వెలుగు సాధించిన ఘన విజయమే దీపావళి.

తానా ఫౌండేషన్ 'చేయూత' పేరుతో ఓ కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించింది. కరోనా కారణంగా ఎన్నో కుటుంబాల్లో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆయా కుటుంబాల్లోని విద్యార్థుల చదువుకు ఆటంకం కలగరాదన్న ఉద్దేశ్యంతో తానా ఫౌండేషన్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ చేయూత ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు దాదాపు *20,000* రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది. దాతలు తాము కోరుకున్న స్టూడెంటుకు తానా ఫౌండేషన్ ద్వారా ఈ సహాయాన్ని ఇవ్వవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో చేయూత కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఇప్పటికే చాలామంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను దాతల పేరు మీద పంపిణీ చేయడం జరిగింది. దీనిని మరిన్ని ప్రాంతాలకు విస్తరించి అక్కడ ఉన్న విద్యార్థులకు కూడా సహాయపడనున్నాము. దాతలు ఎవరైనా ఈ చేయూత కార్యక్రమం ద్వారా విరాళాలను అందించాలనుకుంటే ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చు. విద్యాదానం చేసే ఈ కార్యక్రమంలో దాతలు ముందుకు రావాలని కోరుతున్నాము.

అలాగే తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు, అవసరమైన సేవాసంస్థలకు, పాఠశాలల్లో లైబ్రరీల ఏర్పాటుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయాన్ని అందించేందుకు ముందుంటుందని మరోసారి తెలియజేస్తున్నాను.

అందరికీ దీపావళి శుభాకాంక్షలు...

ఈ దీపావళి వెలుగుల్లో కోవిడ్ మహమ్మారి అంతమవ్వాలని కోరుకుందాం.

ధన్యవాదాలతో...

నిరంజన్ శృంగవరపు

# TANA FOUNDATION

***"To Share, To Care and to Serve the Needy"***

# తానా ఫౌండేషన్ విస్తృత సేవలు



కర్నూలు జిల్లా శిరివెళ్ల మండలంలో తానా ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు నిర్వహించింది. తానా ఫౌండేషన్ ఛైర్మన్ శృంగవరపు నిరంజన్ స్వగ్రామమైన రాజ నగరంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికాలోని తెలుగువారికి విస్తృత ప్రయోజనాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటామని అన్నారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కరోనా సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పేదలను ఆదుకొనేందుకు దాతల ద్వారా రూ. 5 కోట్ల నిధులను సమీకరించామన్నారు. అలాగే తాను స్వయంగా రూ. 75 లక్షలు తానా ఫౌండేషన్‌కు విరాళంగా అందజేశానన్నారు. ఈ నిధులతో మార్చి నుంచి నేటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు లక్షల కుటుంబాలకు నిత్యావసరాలు, ఐదు లక్షల మందికి మాస్కులు పంపిణీ చేశామని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

### తల్లి జ్ఞాపకార్థం ఉపకార వేతనాల పంపిణీ

తానా ఫౌండేషన్ ఛైర్మన్ శృంగవరపు నిరంజన్ తల్లి దివంగత ఇంద్రావతి ప్రథమ వర్ధంతి సందర్భంగా రాజనగరంలో తానా చేయూతగా ఐదుగురు ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాల కింద రూ. 20 వేలు చొప్పున లక్ష రూపాయలు, మహిళలకు రూ. 1.5 లక్షల విలువ చేసే చేనేత చీరలను పంపిణీ చేశారు. అలాగే విజయవాడలోని ఆదరణ ఓల్డ్ ఏజ్ హోంలో ఉంటున్న వృద్ధులకు, మహిళలకు పంచెలు, చీరలను తానా ఫౌండేషన్ ఛైర్మన్ పంపిణీ చేశారు. వారి మాతృమూర్తి శృంగవరపు ఇంద్రావతి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. విజయవాడలో పలువురికి అన్నదానం కూడా చేశారు.

# Grocery Donation in Tribal Villages of Vizianagaram District

TANA - Telugu Association of North America have been donated groceries to 82 tribal families of 6 villages Krupavalasa, China Akkinavalasa, Ramayyavalasa, Siyo-nivalasa, Kesayivalasa and China Battivalasa to help them during the Pandemic.

Thank you Reddy Raja Gopala Naidu of Abhimani Charitable Trust for planning and implementing this donation.









## తానా ఫౌండేషన్ (ఇండియా) ట్రెజరర్, ట్రస్టి కంభంమెట్టు సాయికి నివాళి



తానా ఫౌండేషన్ (ఇండియా) ట్రెజరర్, ట్రస్టీ కంభంమెట్టు సోమసుందరసాయి మృతిపట్ల తానా ఫౌండేషన్ చైర్మన్ నిరంజన్ శృంగవరపు, తానా అధ్యక్షుడు జయ్ తాళ్లూరి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి తానా ఫౌండేషన్‌కు తీరనిలోటని అంటూ, తానా ఫౌండేషన్ ఇండియాకు ఎఫ్‌సిఆర్ఎ అనుమతిని తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారని, చార్టర్ అకౌంటెంట్‌గా కూడా ఆయన చేస్తున్న సేవల కారణంగా ఇండియాలోని తానా ఫౌండేషన్ అకౌంట్లను సరైన విధంగా నిర్వహించడంలో ఆయన చూపిన శ్రద్ధ మరువలేనిదన్నారు. తానా ఫౌండేషన్ ఈ సంవత్సరం ఇద్దరు ట్రస్టీలను కోల్పోయిందని పేర్కొంటూ సాయి కుటుంబానికి వారు సంతాపం తెలియజేశారు.

# TANA CHEYOOTHA SCHOLARSHIPS DISTRIBUTION




As part of TANA Foundation's 'Cheyootha' initiative, TANA Past President Sri Gangadhar Nadella distributed the scholarships (1 lakh 80,00 rupees) to seven needy students in Madhapur, Hyderabad. Under the guidance of TANA Secretary Ravi Potluri, Philadelphia TANA Youth Team raised the funds for the scholarships by conducting the Summer Math Enrichment Program. TANA Foundation Treasurer Sasikantha Vallipalli, Gopi Vagvala, Muppa Rajasekhar and Prasad Garapati attended the event. Thanks to the Philadelphia TANA Youth team- Aparna vagvala, Thanmaye Yalamanchi, Kushi Amara, Harshini Nuti, Simran Mashru, Esha Singh, Anvitha Koya, Rohan Ari, Nikitha Kanumuru, Grisha Maini,Maria Thomas and Sathvika Ganti.






# తానా చేయూత
# (TANA CHEYUTHA)
**EMPOWERING GENERATIONS**

## SCHOLARSHIPS FOR 2020-2021
YOUR SMALL CONTRIBUTION OF **$250** CAN MAKE A BIG CHANGE.



TANA Foundation sponsors scholarships / educational grants for needy students (Orphans / Single Parent) every year.

## INSTRUCTIONS FOR DONORS

- Select beneficiary from list of applicants or select your own beneficiary
- Please make donation at www.tanafoundation.org
- Select Projects / Campaign: "TANA CHEYUTHA"
- Amount: "Your Wish" (Additional amounts paid will be applied to other orphans / scholarships)
- Comment / Feedback: If you want to sponsor a particular student / Orphan, mention the name here.

Note: Your Donation is 501c(3) tax deductible.

Contact: TANA FOUNDATION TEAM
treasurer@tanafoundation.org | 5083292217

# TANA Mid-Atlantic Food Drive

TANA Mid-Atlantic team donated food supplies to Food banks in Pittsburgh and Doylestown, PA.

Many Thanks to Sri Atluri and Suresh Yalamanchi and Satish Tummala holding the food drives to benefit the community.

TANA Pittsburgh team did a food drive organised by Sri Atluri with the Retired Indian Army Veteran Sri Ramesh Babu and his wife and Bharat Ramesh.











Thanks to TANA - Telugu Association of North America President Jay Talluri, Executive Vice President Anjaiah Chowdary Lavu, Secretary Ravi Potluri, Past President Satish Vemana, Joint Secretary Ashok Babu Kolla, Mid Atlantic Coordi-nator Satish Chundru, Ravi Chandra Vadlamudi and Sarat Kommineni.

# పెన్సిల్వేనియాలో తానా ఫుడ్ డ్రైవ్

అమెరికాలో చలికాలంతో పాటు కరోనా వైరస్ ఉధృతి పెరుగుతూ రోజు రోజుకి కేసులు పెరుగుతుండటంతో చాలామంది హోంలెస్ ప్రజలు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. వారికోసం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అమెరికా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వందకు పైగా ఫుడ్ బ్యాంకులకు ఆహారపదార్థాలు అందజేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పెన్సిల్వేనియా రాష్ట్రంలోని హరిస్‌బర్గ్‌లో తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో న్యూ హోప్ మినిస్ట్రీస్ ఫుడ్ పాంట్రీకి ఆహార పదార్థాలు అందజేశారు.







తానా మిడ్ అట్లాంటిక్ విభాగం కోఆర్డినేటర్ సతీష్ చుండ్రు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తానా కార్యదర్శి రవి పొట్లూరి, తానా పాఠశాల చైర్ నాగరాజు నలజుల హాజరయ్యారు. తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో ఇంకా పదికి పైగా ప్రాంతాల్లో ఫుడ్ డ్రైవ్ నిర్వహించి ఆహారపదార్థాలు అందజేస్తామని, పది వేల కేజీల ఆహార పదార్థాలు అందజేయటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వెంకట్ సింగు, సాంబ అంచ, కిషోర్ కొంక, వెంకట్ చిమ్మిలి, వేణు మక్కెన, చంద్ర వీరెల్ల తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# TANA-NW, Portland Volunteers Meal Distribution

TANA NW volunteers distributed pizza meals to homeless at Salvation Army, Portland, Oregon on 17th October, 7th & 14th Novembver 2020. Thanks to our anonymous sponsors for your generous donations. Thank you, Dev Lavu and Padma Bhogavalli for coordinating these events.

A huge shout out to our ever compassionate and supportive sponsors - Radha and Anjaneya Raju Datla for 7th November meals, Sridevi and Ramachandra Rao Sunkara for sponsoring 14th November meals. Your act of humanity will forever be remembered.

# అమెరికాలోని నిరుపేదలకు తానా సహాయం




అమెరికాలోని నిరుపేదలకు తానా 100,000 డాలర్ల విలువైన ఆహారపదార్థాలను 150 ప్రాంతాల్లో పంపిణీ చేసింది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కబళించిందో, ఎంతమందిని రోడ్డునపాలు చేసిందో అందరికీ తెలిసిందే. అమెరికాలో ఈ కోవిడ్ వల్ల ఎంతోమంది నిరుపేదలు ఇబ్బందులపాలయ్యారు. ఈ నేపథ్యంలో తనవంతుగా ఏదైనా సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమాన్ని 150 ప్రాంతాల్లో నిర్వహిస్తోంది తానా. అన్నీ దానాలలో అన్నదానం గొప్పదని మన పెద్దలు చెబుతుంటారు. ఎంతోమంది నిరుపేదలు తిండికోసం కష్టాలు పడుతున్నారని, అటువంటి వారిని ఆదుకోవడానికే తానా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

CURIE LEARNING

*learning with the leader ...*

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

or call on

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# TANA KALASALA

INDIAN DANCE AND MUSIC COURSES

In affiliation with

## SRI PADMAVATI MAHILA VISWAVIDVALAVAM

Tirupati, Andhra Pradesh, India
(Accredited by NAAC with "A" Grode)

## ADVANCED DIPLOMA COURSES IN DANCE AND MUSIC

Kuchipudi/Bharatanatyam/Vocal

## 2020-2021 Academic Year Admissions Now Open!

### PROGRAM HIGHLIGHTS

- Curriculum designed keeping in mind the lifestyle and academic workload of US kids
- Academic credits from a reputed University in India
- Continue pursuing your passion with your own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

**Structured Learning to Enrich Your Inner Creativity and Pass ion for Dance and Music**

**Enroll Now Online at www.TANA.org**

**FOR MORE DETAILS**

**Visit:** www.TANA.org/Services/Kalasala **Email:** Kalasala@Tana.org

# TANA KALASALA

## Program Highlights

- University diploma course from renowned University Sri Padmavati Mahila Viswavidyalayam, Tirupati, AP
- Curriculum carefully designed keeping inmind the lifestyle and academic workloadof kids in the USA
- Academic credits from a reputedUniversity in India to support their career
- Continue pursuing your passion with your own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

## Benefits to Gurus

- Structured curriculum to support year long teaching for their students
- Opportunity to promote their school as the one offering a University Diploma Course to it•fs students
- Network with University faculty
- Affiliatio n with largest Indo-American non-profit organization in North America, TANA
- Promotion as recommended gurus on TANA website
- Opportunities for their students to participate in TANA events

# అవ్వకు ఆసరా

శుష్కించిన కండరాలతో ఎముకలగూడులా మారిన దేహంతో 80 సంవత్సరాల రాములమ్మ ఒంగోలు నగరం లోని దేవుడుచెరువు వద్ద ఉన్న రేకుల కింద కొన్నేళ్లుగా ఉంటోంది. భర్త నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆసరాగా ఉంటాడనుకొని చేరదీసి పెంచిన కొడుకు ముఖం చాటేశాడు. వయోభారంతో రెండేళ్ల క్రితం మంచం పట్టిన రాములమ్మ ఆలనాపాలనా చూసేవారు లేక, ఎవరైనా దయతలచి ఓ ముద్ద పెడితే తినడం... లేదంటే కడుపుమంటను పంటి బిగువున అదిమి పెట్టుకొని పడుకోవడం అలవాటు చేసుకొంది.

ఆమె పరిస్థితిని ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా తెలుసుకొన్న తానా స్పందించి ఆమెకు చేయూతనివ్వ డానికి ముందుకు వచ్చింది. తానా సంస్థకు చెందిన ప్రతి నిధి స్పందనతో సేవా వలంటీర్ సర్దార్ బాషా ఆ వృద్ధురాలు ఉంటున్న పాక వద్దకు చేరుకొని ఆమెను శుభ్రపరచడంతో పాటు, కరోనా పరీక్షలు కూడా చేయిం చగా నెగెటివ్ వచ్చింది. అలాగే మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి వృద్ధురాలిని పరామర్శిం చారు. ఈ సందర్భంగా సర్దార్ పాషా తానా సంస్థ సహ కారంతో ఆమెను రమణమహర్షి ఆశ్రమంలో చేరుస్తా మని తెలిపారు.








# Enjoy Araku Boomi Instant Coffee

- Arabica Beans from Araku Valley
- Award Winning Beans
- Quality Highly Ranked by Specialty Coffee Association
- No Chicory. 100% Pure Coffee
- Tastes like Filter Coffee

**Available at your local Indian stores.**

araku boomi instant coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

# తానా 'నారీ-సాహిత్య భేరీ' విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక విజయదశమి సందర్భంగా అంతర్జాలంలో నిర్వహించిన 'నారీ-సాహిత్య భేరీ' కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 24 మంది వాగ్గేయ కారిణులు పాల్గొని అద్భుతమైన స్వీయ సాహిత్యంతో కూడిన పాటలను వినిపించారు.

తానా అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ, మహిళా సాహితీవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో 'నారీ-సాహిత్య భేరీ' శీర్షికను ప్రారంభించామని, నారి లేకపోతే- నరలోకమే లేదని, వనిత లేకపోతే- జనతే లేదని, కాంత లేకపోతే- కలియుగమే లేదని, విశ్వ విజయభేరి- వీరనారి అంటూ నారీ శక్తిని గౌరవించడం, అభిమానించడం మన అందరి కర్తవ్యం అన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా॥ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని నింపటానికి మహిళా సాహిత్యం ఎంతగానో ఉపకరిస్తుందని, మహిళా సాహితీవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నవ సమాజానికి నాంది పలికినట్లవుతుందని, రానున్న కాలంలో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు అందిస్తామని ప్రకటించారు.

సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, 'నారీ-సాహిత్యభేరి' శీర్షిక ప్రారంభించడం తానా తెలుగు సాహితీ చరిత్రలోనే ఒక మైలురాయని, ఇది ఒక శుభపరిణామం అన్నారు.

ఈ గానలహరి కార్యక్రమంలో మహిళలు మేల్కొనాలని, హక్కుల కోసం పోరాడాలని, అమ్మను మించిన దైవం లేదని, సృష్టికి మూలం స్త్రీ అని, ప్రతి పురుషుడి విజయం వెనక స్త్రీ ఉందని, స్త్రీ శక్తిని మించిన శక్తి మరొకటి లేదని, స్త్రీ సాధించలేని విజయం అంటూ ఏదీలేదని, స్త్రీ నడుం బిగించి






ముందుకు సాగాలని, పిరికితనంతో వెనుకడుగు వేయరాదని, మహిళలపై అత్యాచారాలు జరుపుతున్న మానవమృగాల పై తిరగబడాలని అనేక సందేశాత్మక నేపథ్యంతో కూడిన పాటలను, గేయాలను ఆలపించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మీయ అతిథులు- మ్రంగిపూడి రాధిక (సింగపూర్), డా॥ బండారు సుజాత శేఖర్ (హైదరాబాద్), కవుటూరి గాయత్రి (ఖమ్మం), యామినీ కనకతార (హైదరాబాద్), డా॥ సుధా ఆమంచి (నోయిడా), బుర్ర పద్మశ్రీ (హైదరాబాద్), నిభానుపూడి శ్రీవాణి (హైదరాబాద్), తిరుపతిగారి అంబుజ (మహబూబ్‌నగర్), డా॥ పండ్రంగి శారద (ఒరిస్సా), అడ్డగూరి శ్రీలక్ష్మి (మంచిర్యాల), ఎడవల్లి శ్రీదేవి (తాడేపల్లిగూడెం), వజ్రాల ఇందిర (తిరువూరు), వాణి ప్రభాకర్ (తణుకు), బాన్న రాజేశ్వరి (వైజాగ్), సీతాలత (అనకాపల్లి), కందూరు సుజాతారాణి (హైదరాబాద్), లక్ష్మీ పెండ్యాల (హైదరాబాద్), వై.కే. సంధ్య శర్మ (చిత్తూరు), అడ్డగూడి ఉమాదేవి (వరంగల్), పి.వి. సాయి అనూజ్ఞ (వైజాగ్), ఇంజపురి వసంత (కరీంనగర్), బి. అంజనీదేవి (గుంటూరు), డా॥ భల్లూరి ఉమాదేవి (డల్లాస్), సుందరవల్లి తిరుమల (న్యూజెర్సీ).

తానా అంతర్జాతీయ మహిళా విభాగపు సారథి లక్ష్మీ దేవినేని ఈ కార్యక్రమం చాలా చక్కగా ఉందని, మహిళలకు తానా పెద్దపీట వేస్తుంది అనడానికి ఇదొక మచ్చుతునక అని అన్నారు. తానా మహిళా సేవా విభాగపు నిర్వాహకురాలు శిరీష తూనుగుంట్ల తన వందన సమర్పణలో ఈ కార్య క్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రసార మాధ్యమాల వారికి, సాంకేతిక సహకారాన్ని అందించిన తానా కార్య నిర్వాహక సభ్యుడు సుమంత్ రామిశెట్టికి, ఇతర కార్య కర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ❋




YOUR DAY ... YOUR VISION

Razberry's
Making Moments Memorable

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

# కళాకారులకి 'తానా' అండదండలు



కళాకారులే కాకుండా కళకి ఆయువు పోసే చేతి వృత్తులవారు కొందరుంటారు. మాబు షేక్ అలాంటి వారే. నూజివీడు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వీణ తయారి పరిశ్రమని నెలకొల్పిన కార్మికుడు. ఎన్నో వేల వీణలని తయారుచేస్తూ మరెన్నో వీణలను మరమ్మత్తులు చేస్తున్నవారు. తన శ్రమని, పరిశ్రమని నలుగురికి తెలియచెయటానికి, వెనకపడి ఉన్న పరిశ్రమకి కాస్త చేయూతనివ్వటానికి తానా అధ్వర్యంలో ఫండ్ రైసింగ్ ఈవెంట్ అంతర్జానంలో నిర్వహించబడినది.



ఈ కార్యక్రమంలో ప్రముఖ వీణావిద్వాన్ సుధాకర్ రాయప్రోలు, హైదరబాదు నుంచి శోభా మొక్కపాటి, బెంగుళూరు నుంచి శ్రోతలకి వీనుల విందైన వీణాగానాన్ని, త్యాగరాజు- అన్నమయ్యా కీర్తనలని అందించారు. మాబు షేక్ మాట్లాడుతూ, తను వీణ తయారీని తండ్రి నుంచి ఎలా నేర్చుకున్నది, పలువురి ప్రముఖులకి వీణలను తయారుచేసి ఇచ్చిన విధానాన్ని, వేరేవారికి ఈ విధ్యను నేర్పించాలన్న తన కలని అందరితో ముచ్చటించారు. తనతోనే తన కళ అంతరించిపోకూడదని, పరిశ్రమ నెలకొల్పటానికి సహాయం చేయాలని ఆయన విన్నవించారు.

తానా జాయింట్ ట్రెజరర్ వెంకట్ కోగంటి, రీజనల్ కోఆర్డినేటర్స్ రాజా కసుకుర్తి, సుమంత్ రాం, సతీష్ చంద్రు అధ్వర్యంలొ జరిగిన ఈ కార్యక్రమానికి



విజయ నాదెళ్ల, సుధీర్ నారెపలుపు, వెంకట్ సింగు సహాయ సహకారాలతో అంతర్జానంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తానా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. తానా ఇలాంటి వాటికి సహాయం చేయటానికి ఎప్పుడూ ముందు ఉంటుంది అని తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అంజయ చౌదరి లావు ప్రస్తావించారు. తానా కార్యదర్శి రవి పొట్లూరి మాట్లాడుతూ వీణ తయారీదారుడు మాబుషేక్‌కి తానా తరుపున లక్ష రుపాయల విరాళాన్ని ప్రకటించారు.




కల్చరల్ సమన్వయకర్త సునీల్ పంత్రా కళను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఈ కచేరికి హజరు అయిన అందరికి తానా జాయింట్ ట్రెజరర్ వెంకట్ కోగంటి కృతజ్ఞతలు తెలియచేశారు.




HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

## AROUND THE WORLD
# SHIPPING

**3-5 Days Door to Door Delivery**

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT

**+1 (470) 384-9581**

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

# ‘బాలసాహిత్యం-తెలుగు భవితవ్యం’

## తానా చర్చాగోష్టి విజయవంతం!

తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ‘బాలసాహిత్యం-తెలుగు భవితవ్యం’ అనే అంశం మీద చర్చాకార్యక్రమం అంతర్జాలంలో ఘనంగా జరిగింది.






తానా అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ, బాలసాహిత్యం మీదనే తెలుగు భాషా వికాసం ఆధారపడి ఉందని, బాల సాహిత్యం ద్వారానే పిల్లలకు మన సంస్కృతి, భాష, సాహిత్యం, నైతిక విలువలు అన్నీ లభిస్తాయని, ప్రాథమికదశలో మాతృభాషలో భోదించడంతోపాటు, కథలు, కవితలు, గేయాలు లాంటి బాలసాహిత్యాన్ని కూడా పిల్లలకు అందించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.

ఇటీవలే ఆరు లక్షలమంది విద్యార్థులతో ‘అమ్మానాన్న గురువు పద్యార్చన’ పేరుతో సామూహిక పద్యపఠనా కార్యక్రమం మరియు ‘తానా బాలోత్సవమ్’ కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించామని, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడానికి తానా కట్టుబడి ఉందన్నారు”.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ, బాలసాహిత్యమే తెలుగు భవితవ్యం అన్నారు. ప్రస్తుత బాలసాహిత్య పునాది భవిష్యత్తు భాషావికాసానికి నాంది అన్నారు. మంచి బాలసాహిత్యం లేకపోతే సంస్కృతి లేదు, భాష లేదు, తెలుగుజాతి తన అస్తిత్వం, వైభవం కోల్పోయే ప్రమాదం వుంది. కాబట్టి బాలసాహిత్య రచయితలను, ముద్రణాసంస్థలను ప్రోత్సహించి ఆ రచనలను తల్లిదండ్రులకందించి, బాల్యం నుండే పిల్లలకు తెలుగుభాష పట్ల అనురక్తిని కల్గించాల్సిన అవసరం అందరిమీద ఉందని, అన్నారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బాల సాహిత్యం ఒక నది లాంటిది, అది నిండుగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుంది. బాలసాహిత్య నదికి బాల సాహితీ






వేత్తలు, సంస్థలు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నాలుగు ఉప నదులు. పిల్లలకు కథలు, గేయాలు, నేర్పవలసిన అవసరం, ప్రతి ఇంటిలో బాల సాహిత్యం పిల్లలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులది అన్నారు.

తానా అధ్వర్యంలో పాఠశాల వేలమంది విద్యార్థులతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఆసక్తిగల పిల్లలు చేరవచ్చని తానా పాఠశాల నిర్వాహకుడు నాగరాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తొమ్మిదిమంది బాల సాహితీ వేత్తలు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు, వారిలో- డా॥ పత్తిపాక మోహన్ అనువాద సాహిత్యం వలన వేరు వేరు భాషీయుల సంస్కృతులు, సంప్రదాయాలు విలువలు పరిచయం అవుతాయని, అనేక జీవన విధానాలను తెలిసుకుని వాటిలో మెరుగైన మార్గాలను అందిపుచ్చుకోవచ్చు అన్నారు.

చొక్కాపు వెంకటరమణ వ్యక్తిత్వ వికాసం గురించి మాట్లాడుతూ, 'ఎల్ వో వి ఈ' అనే పదానికి కొత్త నిర్వచనాన్ని, ఆధునిక వ్యక్తిత్వ వికాసధోరణిలో ఆసక్తికరంగా చెప్పారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పిల్లలు ఎదగాల్సిన అవసరం ఉందని, బాలసాహిత్య రచనలు ఆ దిశలో జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.

దాసరి వెంకటరమణ చందమామ కథల వైభవాన్ని చక్కగా వివరించారు. ఒకప్పుడు చందమామ పత్రిక ఎంతోమందిలో మార్పుకు, మనోవికాసానికి దారితీసిందని, చందమామ వంటి బాలల పత్రికలు మరన్ని మరలా రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

పైడిమర్రి రామకృష్ణ బాలసాహిత్యం పై ఒకప్పుడు చిన్నచూపు ఉండేదని, ఇప్పుడు ప్రముఖ రచయితలు కూడా బాల సాహిత్యసృజనవైపు మళ్లుతున్నారని ఇది ఆహ్వానించదగ్గ శుభ పరిణామం అన్నారు.

బెలగాం భీమేశ్వరరావు బాలసాహిత్యంలో వచనం కంటే గేయం పిల్లల్ని త్వరగా ఆకర్షిస్తుందని, తెలుగుభాష భవితవ్యానికి గేయ సాహిత్యం ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు.

కన్నెగంటి అనసూయ, మహిళలు బాల సాహిత్యం రాయడంవల్ల పిల్లలకు ఇంకా త్వరగా చేరుతుందని, బాల సాహిత్యసృజనలో ఎంతోమంది మహిళలు ముందంజలో ఉన్నారన్నారు.

డా॥ సిరి, బాల సాహిత్యంలో ఆరోగ్యానికి సంబంధించిన రచనలు ఎక్కువగా రావలసిన అవసరం ఉందని, విజ్ఞానశాస్త్ర పారిభాషిక పదాలతో బాల సాహిత్యాన్ని అందిస్తే ఇటు విజ్ఞానం, అటు భాష రెండూ వస్తాయన్నారు.

డా॥ వి.ఆర్. శర్మ, కథలు చెప్పే సంస్కృతిని పునరుద్ధంచడం ద్వారా బాలసాహిత్యం తద్వారా తెలుగుభాష పరిపుష్టం అవుతుందన్నారు.

మంచి పుస్తకం సురేష్ పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు క్రమంగా పెంచడానికి ఆకర్షణీయమైన, ఆసక్తికరమైన సాహిత్యం అవసరం అన్నారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా॥ తోటకూర ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తి కరంగా నిర్వహించారు. బాల సాహిత్యంలో లబ్ధ ప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొన్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తమైన, నిర్మాణాత్మకమైన కార్య క్రమంగా నిలిచింది. ❀







# VIRIAH
# Book Release Function in Philadelphia



Philadelphia TANA Team organized "Viriah" book (Telugu) release event on September 27th 2020. Really excited and honored to meet Krishna Gubili garu who is the Author of the book and Guru Gubili garu who translated the book into Telugu. Before starting the event Philadelphia TANA team paid rich tributes to SP Balasubramanyam garu.

Viriah is the story about the Krishna Gubili garu's search for his great grandfather - Viriah Gubili garu, who went to South Africa as a laborer to work in Sugar plantations, more than 1.3 million (13 lakh) Indians were shipped as indentured laborers to sugarcane plantations in British colonies to replace slaves. Viriah Telugu and English books are available in Amazon.

This event is coordinated by TANA Secretary Ravi Potluri. Mid Atlantic Regional Coordinator Satish Chundru, Paatasala Chair Nagaraju Nalajula, Saish Tummala, Sambaiah Kotapati, Sunil Koganti, Sai Jarugula, Koti Yaganti, Hari Motupalli, Prasad Krpthapalli, Chalam Pavulur, Krishna Konagalla, Ranjith Mamidi etc attended the event. Phani Kumar Kantheti and Rajeswari Kodali hosted the event.





## తానా - మంచి పుస్తకం నిర్వహణలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం
# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) 23వ మహాసభలు 2021 జులై 2, 3, 4 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి **పదేళ్లలోపు పిల్లల కోసం బొమ్మల కథలు–2021**కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్, ఇన్ ప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10–12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా పుస్తకం ఉండాలి. నీతిని బోధించటమే కథ ప్రధాన ఉద్దేశంగా ఉండకూడదు. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ/గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పనిచెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది:

**దశ–1:** కథ సారాంశం, నమూనా బొమ్మలు మాకు 2020 నవంబరు 30 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ–2:** ఈ దశకి సుమారు 10 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసినవారికి, బొమ్మలు వేసిన వారికి పదివేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. 2021 మార్చి 31 లోపల బొమ్మలతో పూర్తిచేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా – మంచి పుస్తకం కలిసి 2021 జులై నాటికి ప్రచురిస్తాయి. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

- ❖ నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ ఫిలడెల్ఫియా న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.


రచనలు పంపించవలసిన / సంప్రదించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12–13–439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**
**Email: info@manchipustakam.in**
**కె. సురేష్ – 99638 62926 & వాసిరెడ్డి నవీన్ – 98493 10560**

| | | | |
|---|---|---|---|
| **జయ్ తాళ్లూరి** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **కె. సురేష్** |
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |

# తూర్పుపాతెం మామాజీ

కారు డ్రైవ్ చేస్తున్నా వాసిరెడ్డి నవీన్‌గారి పక్కన నేను, వెనక సీట్లో కవి శివారెడ్డిగారూ, చరితా గ్రాఫిక్స్ సుబ్బయ్యగారూ కూర్చున్నారు.

కథ 2018 ఆవిష్కరణకి నరసాపురం వెళ్తున్న మా కార్లో సందడే సందడి. ఒకటిగాదు రెండుగాదు రకరకాల టాపిక్స్. అన్నీ మానవ సంబంధాల గురించే.

వెయ్యి అబద్ధాలాడి ఒక పెళ్లి చేసినో మహానుభావుడ్ని వాళ్లు తెగ మెచ్చుకుంటూ, "మానవ సంబంధానికి అసలైన అర్థం తెలుసున్న మనిషా కృష్ణమూర్తిగారు," అనా నవీన్‌గారంటుంటే వింటున్న నాకు మామాజీ గుర్తుకొచ్చేరు.

## పెళ్లి పౌరోహిత జ్ఞాపకాలు



మేమిప్పుడెళ్తున్న నరసాపురానికి అవతలొడ్డునున్న కోనసీమలో ఉందా తూర్పుపాలెం గ్రామం. ఆ వూరి మనిషైన ఆ మామాజీ అసలు పేరు అడబాల నారాయణమూర్తి.

ఎన్ని అబద్ధాలాడేరో ఏం పాట్లు పడ్డారోగానీ ఒకటిగాదు రెండుగాదు పదివేల పెళ్లిళ్లు చేసినా మామాజీ గురించి చెపితే షాకయిపోయినా ముగ్గురూ, 'గొప్ప విషయం... చాలా గొప్ప మనిషి గురించి చెప్పేరు,' అన్నారు.

"ఆయనెలాగుంటారు? చూసేరా ఆ మనిషిని?" అన్నారు నవీన్.

"లేదు. రేపు మన ఫంక్షనయ్యేకా వెళ్తున్నా చూడ్డానికి," అన్నాను.

"ఇంకా చెప్పు నాయనా ఆయన గురించి?" అన్నారు కవి శివారెడ్డి.

ఈ పెళ్లిళ్లు చేయడమే ధ్యేయంగా పెట్టుకుని రాత్రీపగలనక ఇదే పనిమీద వుంటా ఏ స్వార్థం లేకుండా ఇన్ని వేల పెళ్లిళ్లు చేసి, ఆస్తి మొత్తం పోగొట్టుకున్న ఆ మామాజీని వాళ్ల వూరోళ్లు, ఆ చుట్టుపక్కల వూళ్లోళ్లు, "ఇన్ని చేసిన మీకు మేమేం చెయ్యగలం?" అన్నారు.

"నాకేమీ చెయ్యొద్దు... నేనేదీ ఆశించి చెయ్యలేదీ పెళ్లిళ్లు," అంటా నవ్వుతా ఆకాశం కేసి చూసేరు.

అప్పుడాళ్లంతా కల్సి వాళ్ల తూర్పుపాలెం ఊరిని ఆనుకుని ప్రవహించే రక్తతుల్య (వశిష్ట గోదావరి) పాయ ఒడ్డునే వున్న సుబ్రమణ్యేశ్వరస్వామి గుడి పక్కనే ఇంకో గుడి కట్టి దాంట్లో ఆ మామాజీ విగ్రహ ప్రతిష్ట చేసేరు.

ఇదంతా అయ్యేకా సాయంత్రాలప్పుడు, ఒక కుర్రోడు ముసలి మామాజీని తన సైకిలెనకాల ఎక్కించుకుని, ఆయన గుడి దగ్గరకి తీసుకొచ్చి దింపుతాడు. తన గుడి పక్కనే వున్న ఆ చిన్ని సిమ్మెంటు దిమ్మ మీద కూర్చునే మామాజీ, గుళ్లో తన విగ్రహాన్ని చూస్తారు. తర్వాత ఆకాశంకేసి చూస్తారు. చీకటిపడే దాకా అలా మార్చిమార్చి చూస్తానే వుంటారు. తర్వాత ఆయన్ని సైకిలెనకాల ఎక్కించుకున్నా కుర్రోడు వాళ్లింట్లో దింపేసెళ్లిపోతాడు.

"ఇదీ ఇప్పుడు మామాజీ జీవితం," అంటా ఆగేను.

"చాలా గొప్ప మనిషి," అంటా కళ్లు మూసుకున్న శివారెడ్డిగారు, "అలాంటి గొప్ప వ్యక్తుల్ని తప్పకుండా చూసేసిరావాలబ్బాయ్... ముందు నువ్వెళ్లిరా... వేంకూడా వీలు చూసుకునెళ్లొస్తాం," అంటుంటే నవీన్‌గారూ సుబ్బయ్యగారూ కూడా అదే మాటన్నారు.

మర్నాడు ఆ నర్సాపురం గోదారి ఒడ్డునున్న వై.ఎన్. కాలేజీలో ఫంక్షన్ టైముకొచ్చిన మిత్రుడు విజయ్‌కి విషయం చెపితే, "ఐతే... రేపు ఇక్కడ కార్యక్రమం అయ్యేకా బయల్దేరదామా?" అన్నాడు.

❋

బుక్ రిలీజ్ ఫంక్షనైపోయింది.

ఇద్దరం ఆ వై.ఎన్. కాలేజీ దాటతా వుంటే జంపాల చౌదరిగారన్నట్టు పోలికలు సరిగా లేని బాపుగారి విగ్రహం దగ్గరాగేం.

కాసేపయ్యేకా, "బాపుగారు కూడా ఇప్పుడు మేం కలవబోయే మామాజీలాగ నిస్వార్థజీవే," అన్నాను.

"అంత గొప్పాయనా బాపూగారు?" అన్నాడు విజయ్.

"నాకు," అన్నాను.

"ఏంటండీ ఆయన్లో గొప్పదనం?"

"ఇప్పుడు మామాజీని కలిసే మూడ్‌లో వున్నాను గదా. కుదిరితే రేపు మాటాడుకుందాం," అనేటప్పటికి ఇంకేం మాటాడకుండా ఆ నర్సాపురం రేవు దిగువలోకి పోనిచ్చేడు తన కారుని.



❋

ఫంట్ ఎక్కుతావుంటే ఎప్పుడూ కలిగే అనుభూతే. ఒక బొలేరో, ఒక బేలినో కార్లూ బోల్డన్ని టూవీలర్లతో చాలామంది జనాల్తో కిటకిటలాడిపోతా వున్న ఆ ఫంట్‌లో వాళ్లకి పోనిమ్మంటా సిగ్నలొచ్చేటప్పటికి మరి కదుల్తుంటే, ఒక చిన్ని వూర్ని ఆ ఫంట్ గోదాట్లో

మోసుకుపోతున్న ఫీలింగ్ తూర్పువేపు నించొస్తున్న గాలి మగోళ్ల చొక్కాల్లోకి దూరేటప్పటికి బుడగల్లా ఉబ్బుతున్నాయి. ఎగురుతున్న ఆడోళ్ల పైటలు ఆళ్లే సర్దుకుంటున్నారు.

హాయిగా వెళ్తున్న ఆ ఫంటంతా కల తిరుగుతున్న అమ్మాయి అందరికేసీ నవ్వుతా చూస్తా గలగల మాటాడేస్తా వేపిన శనగలు అమ్ముతుంటే మేమూ కొన్నాం. అలా అమ్ముకుంటా పోతా మధ్యమధ్యలో పొడగాటి ఆ చుక్కాని రాడ్ పట్టుకు నిలబడ్డ కుర్రోడ్ని చూస్తా నవ్వుతుంటే వాడూ నవ్వుతా కన్ను గొట్టేడు.

సిగ్గుపడతా తనూ కొట్టింది.

సగం దూరమెళ్లేకా కిళ్లీలాగ చుట్టిన కాయితంలో కాసిని శనగలేసిస్తుంటే నవ్వుతా అందుకున్నా కుర్రోడు, "ఏం కూరొండేవ్ ఇవ్వేళ?" అన్నాడు.

"ఏం వండలేదు," అంది.

"అదేంటీ?" అన్నాడు.

" ఏకాదశి కదా ఉపవాసం," అంటుంటే వాడి దగ్గరకెళ్లిన విజయ్, "ఆ శనగల పిల్లని లవ్‌లో బానే పారేస్తన్నావ్," అన్నాడు.

"లవ్ ఏంటండి బాబూ అది నా మిసెస్సు," అనా చుక్కాని కుర్రోడనేటప్పటికి కంగారుపడ్డ విజయ్, "మీకు పెళ్లయ్యిందా? అన్నాడు.

"అవును సారూ."



"లవ్ మేరేజా?"

"లవ్ చేసేసేకా ఆ తూర్పుపాలెం మామాజీ గారికి చెపితే పెద్దోళ్లతో మాటాడి అంతర్వేది గుళ్లో చేసేరు మా పెళ్లి," అంటుంటే, "ఇంకా చెప్పు?" అన్నాడు విజయ్.

చాలా గొప్పగొప్ప విషయాలు చెప్పేడా మామాజీ గురించి.

వింటున్న నేను చాలా థ్రిల్లయ్యి పోతున్నాను. ఇలా ఇన్నివేల జంటలు కళకళ్లాడేలా చేసినా మామాజీకి ఇన్ని కథలున్నాయా? అలాంటాయన్ని ఇప్పుడు చూడబోతున్న నాకెలాంటి కథలు చెపుతారో! అనుకుంటుండగా సఖినేటిపల్లి రేవొచ్చేసింది.

దిగుతున్న మాకు పవన్‌కళ్యాణ్ హోర్డింగ్స్ కనిపించినియ్యి. గలగలమంటా జనాల అరుపులూ కేకల్తో మోతెక్కిపోతున్న రేవులోంచి బయల్దేరెళ్తుంటే ఎదురైనా సఖినేటిపల్లిలంకలో ఒకటికాదు రెండు కాదు అయిదారు, రకాల స్కూళ్ల బస్సులు. అన్నిటి రంగూ ఒకటే క్రోమ్ ఎల్లో.

వాటినే చూస్తున్న విజయ్, "ఈ కాన్వెంటు చదువులూ, టీవీల వల్లే మన యాసాగోసా మాయమై పోతున్నాయి కదా?" అన్నాడు.

"అవును. మన యాసలో మాటాడ్తుంటే అదో రకం సంగీతం వింటున్నట్టుంటది నాకు. అది మొత్తం పోతుందిప్పుడు?" అన్నాను.

"భలే చెప్పేరు... ప్రోగ్రెస్‌కి మనం వ్యతిరేకులం కాదుగానీ మా గొప్పగా వుండే ఆ యాస భాషలో అందాలన్నీ పోతున్నాయన్న బాధ మట్టుకి చాలా వుంది నాకు," అన్నాడు విజయ్.

సఖినేటిపల్లి సెంటర్లోకొచ్చింది మా కారు. దారికి ఎడంపక్కన పంచాయితీ ఆఫీసు ఎదురుగుండా మా ఫ్రెండ్ సూరిబాబు పాక హోటేలు. కుడిపక్కన అన్నవరం అనే ఇంకో ఫ్రెండ్ పనిచేసే స్వీట్ల కొట్టు. అది దాటితే డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ బావగారైన అల్లూరి వెంకటసుబ్బరాజు గారిల్లు. అలాంటి చాలా ఇళ్లు దాటేకా ఎడంపక్కన చెత్తతో నిండిపోయున్న ఆ సఖినేటిపల్లి లాకులూ, మూడు తూముల సెంటరూ

దాటుతుంటే చర్చి. సగం సగం ముగ్గిన అరిటిగెలలు వేలాడగట్టిన పళ్లకొట్లు. ఆ చిన్ని వంతెన కిందున్న పెంకుటిళ్ల అరుగుల మీద కొబ్బరికాయల గుట్టలు.

కొత్త హోండా బండేసుకుని మాకెదురొస్తున్న కుర్రోడు మమ్మల్ని గుద్దెయ్యాల్సిందే. కొంచెంలో తప్పేటప్పటికి, "ఎవడండీ ఈడు?" అన్నాను.

"గల్ఫ్ నించి మొన్నే దిగిన బాపతు. కొత్త బండి కొని ఇలా తిరుగుతా మూడ్నెల్ల తర్వాత ఆ తెల్లారగట్ట బయల్దేటప్పుడు చవగ్గా అమ్మేసుకునెళ్లిపోతారు. ఇలాంటి జనం బోలెడుమందిక్కడ," అన్నాడు.

"ఇది నిజమేనా విజయ్‌గారూ?... రోజూ రెండొందల మంది జనం మల్కిపురం నించి గల్ఫ్, ఇజ్రాయిల్ వెళుతుంటారంట?"

"రెండొందలమంది కాదు ఇంకా ఎక్కువ మందే."

"ఔనా?"

"మీకీ సంగతి తెల్సా! రాజోలు నియోజకవర్గం ఓటర్లు ముప్పై అయిదువేల మంది గల్ఫ్‌లో వున్నారు. అసలు వాళ్లని ఆ దేశం సాగనంపేటప్పుడు ఏడుపులు వినాలంటే సాయంత్రాలప్పుడు మల్కిపురం బస్టాండ్ కెళ్లాలి మనం," అంటా చెప్పుకుపోతుంటే టేకిసెట్టి పాలెం సెంటరొచ్చింది. ఎడంపక్కకెళ్తే అప్పనరాముని లంక. తిన్నగా మల్కిపురం వేపెళ్లిపోతున్న మా కారు లోంచి చూస్తుంటే కుళాయి దగ్గర నీళ్లు పట్టు కుంటున్న ఆడోళ్ల గుంపు పక్కనించి చాలా స్టైల్‌గా అలంకరించుకునెళ్లిపోతున్న ఆడమనిషిని చూస్తా, 'మొగుడా గల్ఫ్ నించి సంపాయించింది పంపిస్తుంటే దీని పనిక్కడిలాగుంది,' అనుకుంటుండగా వింటున్న మేం ముందు కెళ్లిపోతున్నాం.

విశ్వేశ్వరాయపురానికి ఎంట్రన్స్‌లో వున్న కొబ్బరి తోటలో వున్న మేడ దాటబోతుంటే ఆపమంటా చెయ్యూపిన ఒక రాజుగారు, "ఎందాకా సిఐగారూ?" అన్నాడు విజయ్‌ని.

చెప్పేటప్పటికి, "అవునా మామాజీగారిని చూడ్డానికెళ్తున్నారా?" అన్నాడాయన.

"అవును. హైదరాబాదునించొచ్చేడీయన. కలవా



లంటే తీసుకెళ్తన్నాను."

"ఐతే ఒక్కసారి మా మేడలోకి రావాలి మీరు," అన్నాడాయన.

నవ్వేసిన విజయ్, "టీ పుచ్చుకోడానికే గదా? తర్వాతతొస్తాను రాజుగారూ. రాత్రికీయన్ని పాలకొల్లులో హైదరాబాదు ట్రైనెక్కించాలి," అంటా ఎంత చెప్పినా వినకండా ఎప్పుడో అరవయ్యేల్లో కట్టినాళ్ల అద్దాల మేడవేపు లాక్కెళ్లిపోతున్నాడా రాజుగారు.

లోపలికెళ్తే పొడగాటి పెద్ద హాలులో పాతకాలం నాటి సామాన్లు. కుడిపక్కో మూడు, ఎడంపక్కో మూడు పెద్ద పెద్ద గదులు.

కాఫీ పెట్టమంటా లోపలికి వినిపించేలా అరుస్తా చిట్టచివర్నున్న ఆ ఎడంపక్క గది వేపు తీసుకెళ్లేరు.

విచిత్రం!

ఆ గదికి తలుపుల్లేవు. పోలీస్టేషన్లో సెల్లా సన్నటి ఇనపరాడ్లతో గ్రిల్ లోపల నిక్కరేసుకునున్న గెడ్డం, జుట్టూ బాగా పెరిగిన ముప్పయ్యేళ్ల మనిషి.

చిత్రంగా చూస్తా, "ఎవరు ఈ మనిషి?" అన్నాడు విజయ్.

"మా అబ్బాయి. నా ఆస్తి వందెకరాల కొబ్బరి తోట, ఏభై ఎకరాల పంటపొలంకి వారసుడు," అంటుంటే చంటిబిడ్డ ఎత్తుకునొచ్చినొకావిడ కాఫీగ్లాసు ఆ మనిషికిస్తా బిడ్డని దింపితే మమ్మల్నదోలా చూస్తా తాగుతున్నాడు.

గ్రిల్ పట్టుకున్న ఆ రెండేళ్ల కుర్రోడు, "నాన్నా... నాన్నా," అంటున్నాడు. అదంతా చూస్తున్న నా మనసంతా అదోలాగయిపోతుంది.

ఈలోగా స్టీలు పళ్లెంలో గ్లాసులు పెట్టుకుని మళ్లా వచ్చినావిడ తీసుకోమన్నట్టు అందించింది.

తాగుతా ఆ వాతావరణాన్ని చూస్తున్న విజయ్, "ఏంటి సూరపరాజుగారూ? ఏంటిదంతా?" అన్నాడు.

"లోపలికెళ్తున్న ఆ అమ్మాయి మా కోడలు. మూడేళ్ల క్రితం రాజోలు అవతలున్న పొదలాడ చుట్టాలింటికెళ్లినప్పుడు ఈ అమ్మాయిని చూసి ప్రేమించేనంటా వచ్చి చెప్పేడు. నేనొప్పుకోలేదు. చాలా గొడవ చేసేటప్పటికి పిల్ల తరపు నించొచ్చిన మామాజీ చాలా చక్కగా నాతో మాటాడి ఒప్పించి, అప్పనపల్లి వెంకన్నబాబు గుళ్లో పెళ్లి చేసేరు.

"మేలిం బంగారంలాంటి మా కోడలుపిల్ల, ఏడాది తర్వాత మగబిడ్డని కన్నాక ఏవయ్యిందో ఏంటో గానీ ఇలా తయారయ్యేడీడు. రాత్రీ పగలనక నిద్రోకుండా ప్రాణాన్ని తీస్తన్న ఈడ్ని ప్రాణంలా కాపాడుకుంటుందీ పిల్ల... చివరికేమవ్వుద్దో చూడాలి మరి," అంటా ఆగితే, దగ్గరకెళ్లి అతన్ని చూసొచ్చిన నేను, "ఈ పెళ్లి మామాజీ చేసేరా?" అన్నాను.

అవునన్నట్టు తలాడించినా సూరపరాజు, ఆ మామాజీ గురించి మాగొప్పగా చెపుతా, ఆ మనిషి కేరెక్టర్ గురించి ఇలాగలాగ్గాకుండా వివరిస్తుంటే... వింటున్న నాకేగాదు ఎవరికన్నా సరే వెంటనే వెళ్లిపోయి ఆ మహానుభావుణ్ని దర్శనం చేసేసుకున్నాక ఆయన్ని చాలా అడగాలనిపిస్తుంది.నాక్కూడా అలాగే అనిపించడంతో విజయ్ వేపు చూసేను.




"నేను మళ్లీ వచ్చేటప్పటికి మీ అబ్బాయి సెట్టయిపోతాడు చూడండి," అంటా ధైర్యం చెప్పిన విజయ్, "మరి బయల్దేరతాం," అంటా బయటికొచ్చి కారు స్టార్ట్ చేసేడు.

*

దారి పొడుక్కీ ఎక్కడికక్కడ పవన్‌కళ్యాణ్ పోస్టర్లు, కటౌట్లు, పాతకాలం ఇళ్లు, మేడలూ చాలా కనిపిస్తున్నాయి. దారి పక్కనే వున్న నీలం రేకుషెడ్డులో నాలుగు నల్లటి ఆవులు గమ్మత్తుగా చూస్తున్నాయి మమ్మల్ని.

శంకరగుప్తం ఊళ్లోంచెళ్తున్న మా కారు, పెద్దపెద్ద మర్రిచెట్లలాంటి నిద్రగన్నేరు చెట్ల వరస దాటేకా మా దారికి కుడిపక్కనున్న ఆకుపచ్చ రంగు ద్వారం దగ్గ రాపిన విజయ్, "చదవండి," అన్నాడు.

చదివేను. మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు పుట్టిన చోటు అది. ఆ ఆర్చి వెనకాల చిన్న పెంకుటిల్లుండేదేమో. ఇప్పుడు మట్టుకి మొక్కలు మొలిచున్న ఖాళీస్థలం.

నల్లమేకకి తాడు కట్టి మా ముందునించి లాక్కెళ్లిపోతున్న ఆ మనిషిని పిల్చి, ఏం తెలీనట్టు 'ఎవరిదీ స్థలం?" అనడిగితే "ఎవరో బ్రామ్మల్దండి. ఆళ్ల బంధువెవరో ఇక్కడ పుట్టేరంటండి. ఆమధ్య చంద్రబాబునాయుడు గవర్నమెంటోళ్లొచ్చి ఆ పుట్టినాయన విగ్రహం కూడా పెడదామనుకున్నారంటండి," అంటుంటే మేక మరీ ఎక్కువగా అరవటంతో దాన్నే చూస్తా, "పొద్దట అమ్మోరి బలి వేసేస్తామని దీనికిప్పుడే తెల్సిపోయిందండి. అందుకే ఈ ఏడుపులు," అంటా లాక్కెళ్లిపోతున్నాడు దాన్ని.

అక్కడ్నించి కదిలిన మేం పెద్ద వూరయిన ఆ పడమటి పాలెం దాటుతుంటే ఎక్కడికక్కడ గల్ఫ్‌లో వుంటున్న జనాల ఇళ్లు. అచ్చు ఆ దేశం మోడల్ ఇళ్లు ఇక్కడ లేచినియ్యి. ఒక ఇంటి ముందు ఒంగుని తుడుస్తున్న ఆ ఆడమనిషి మెడలో మంగళసూత్రాలు గడియారం పెండ్యూలంలాగ వేలాడతా ఊగుతున్నాయి.

ప్రెజెంట్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదుగారి

వినయిల్స్ చూసిన విజయ్, "పవన్‌కళ్యాణ్ పార్టీ. ఈయన నెగ్గారీ ఏరియాలో," అన్నాడు.

మళ్లీ ఇంకో పెద్ద ఊరయిన కేశినపల్లి దాటుకుంటూ ఆ తూర్పుపాలెం ఊళ్లోకి ఎంటరయ్యేటప్పటికి నాకే తెలీని ఏదో ఉత్సాహం. ఇప్పుడు మామాజీని చూడబోతున్నానన్న ఆత్రం, ఆవేశం. ఎన్ని విషయాలు తెలిసాయి ఆయన గురించి. ఎన్ని కథలు విన్నాను ఆ మామాజీగారివి. ఈమధ్యకాలంలో ఎవరి కథలూ ఇన్ని వినలేదే!!

డబ్బున్నోళ్లు చాలా బాగా వున్నట్టున్నారు. ఊరు చిన్నదయినా చాలా పెద్ద పెద్ద ఇళ్లు, మండువా లోగిళ్లు అన్నీ ఎప్పుడో పందొమ్మిది వందల ఏభై, అరవయిల్లో కట్టినవి.

అవన్నీ, దాటుకుంటూ ఆ వీధి చివరికెళ్లి కుడి పక్కకి తిరిగితే కొబ్బరితోట మధ్యలో సన్నటి దారి. చివర్లో ఆ రక్తతుల్య గోదావరి పాయ. అటుపక్క గూడపల్లి అనే చిన్న గ్రామం. ఇటుపక్కనించి అటు పక్కకి దాటించడానికి సూర్రావు అనే ముసిలోడి పడవ వుండేదంట. వంతెన కట్టేసేరు గాబట్టి ఇప్పుడు లేదది.

ఆ గోదావరి పాయ అంచున కట్టిన మామాజీ గుడిలోపలి విగ్రహాన్ని చూస్తున్న నాతో, "మీరిక్కడుండండి. ఆ మామాజీ ఇక్కడికొస్తారో, మనల్ని వాళ్లింటికి రమ్మంటారో కనుక్కుని వస్తాను," అంటూ కారు రివర్స్ చేసుకునెళ్లేడా విజయ్.

కాసేపు మామాజీ విగ్రహం చూసిన నేను అలా ఆ గోదారిపాయ గట్టు మీంచి ముందుకి నడవడం మొదలెడితే నీళ్లలో వున్న పీతల సత్యం అనే ముసిలోడు, తన వలలోకి చేపలొస్తే వెంటనే నీళ్లల్లోకి వదిలేసి, పీతలు మట్టుకే పడతాడంట.

వింటున్న నాకు విడ్డూరం అనిపించింది.

ముందుకి నడుస్తుంటే వస్తాపోతా వున్న చిన్ని చిన్ని వేటపడవలు. అవతలి గట్టుమీది జనం అమ్మవారి మాల వేసుకున్నట్టున్నారు. కొబ్బరితోటలో చెట్టుకీ చెట్టుకీ మధ్య తాడు గట్టి ఆరేసిన ఆరెంజ్ కలర్ పంచలూ, చొక్కాలు పల్చని గాలికెగురుతున్నాయి. రాలిన కొబ్బరికాయల పోగుని మొగుడూ పెళ్లాలు కల్సి వాళ్ల చిన్ని పడవలో కెక్కిస్తున్నారు. నీళ్లమధ్య తన



పడవనాపినా ముసిలోడు విసిరిన తన చిన్ని వలని నెమ్మదిగా లాగుతున్నాడు.

అలాటివన్నీ చూస్తా కొంత దూరమెళ్లాక వెనక్కి తిరిగిన నేను నడుచుకుంటా ఆ గుడి దగ్గరకొచ్చేటప్పటికి చీకటి చిక్కపడిపోయింది.

ఏమైపోయేడో ఇంకారాని విజయ్ కోసం చూస్తుంటే... ఈ లోపల వచ్చినా మనిషి గుడిలో మామాజీ విగ్రహం ముందు దీపం పెడ్తున్నాడు.

అది చూసిన నేను, "ఇదేంటీ?" అన్నాను.

"మామాజీ చనిపోయేరు గదాండీ," అన్నాడు.

"ఎప్పుడూ???"

"రెండు రోజులైంది."

"ఏంటీ?"

"ఏ జబ్బూ చేసి కాదండి. మామూలు చావే. నిద్ర లోనే కాలం చేసేరు."

అదోలాగయిపోయిన నేను కట్టిన ఆయన సమాధి కనపడ్తదేమో అని చూస్తే, "వాళ్ల సాంప్రదాయం ప్రకారం శవాన్ని పూడ్చిపెట్టరంట. అందుకే దహనం చేసిన బూడిదని ఈ రక్తతుల్య పాయలో కలిపేసేరు," అన్నాడు.

ఆ మామాజీని తనలో కలుపుకున్న ఆ తల్లి గోదారినే చూస్తున్న నేను, 'ఈ ప్రపంచానికింత చేసినాయన్ని చూడ్లేకపోయేనే, ఆయన్ని అడుగుదామనుకున్న ప్రశ్నలన్నీ నా దగ్గరే వుండిపోయాయే,' అనుకుంటుండగా ఆగినా కారులోంచి డల్‌గా దిగుతున్నాడా విజయ్‌బాబు.

# జీవచలనం

## దేవిప్రియ



ఆగిపోయిన వాళ్లవెంట
ప్రపంచమంతా ఆగిపోదు,
మూగబోయిన పాట వెంట
శబ్దసంచయమంతా స్తంభించిపోదు.
ఒక్కసారి కలయచూడు
ఏదీ నిలిచిపోలేదు.
అలజడిగా, సంరంభంగా
లోకమంతా సాగిపోతోంది.
కేరింతలు, ఉత్సవాలు, వేడుకలు
మహాసభలు, ఊరేగింపులు
ఏదీ ఎక్కడా నిలిచిపోదు.
ఈ లోకానికి మరే ప్రపంచంతోనూ
ఎటువంటి ప్రమేయమూ లేదు.
భూమితో తెగతెంపులు చేసుకుని
జీవనయానం నుంచి ప్రాణగమనం నుంచి
విరమించుకున్న ఎవరినీ ఈ నేల
క్షణమాత్రం కూడా పరిగణించదు
చైతన్యంతో జీవంతో కొట్టుకుంటున్న
గుండెలకే ఇక్కడ పిలుపులు అందుతాయి
జీవించి నవనవలాడుతున్న వారికి మాత్రమే
ఈ ధరణి మీద సంచరించే హక్కు
పోయినవాళ్లు పోయినట్టే
లేనివాళ్లు లేనట్టే
జనాభా లెక్కల్లో వాళ్లని లెక్కించరు.
వాళ్లిక ప్రేమించేవారి అంతరాలలో
తలదాచుకోవలసిందే
వాళ్లు జీవించేది వీళ్లు జీవించినంతవరకు
ఇక అక్కడే.

*గుంటూరు జిల్లా తాడికొండలో పుట్టిన దేవిప్రియ, నూనూగు మీసాల నూత్న యవ్వనంలోనే ప్రజావాహిని పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు- అక్కడ మొదలైన దేవిప్రియ పాత్రికేయ వ్యక్తిత్వం వికసించి 'ప్రజాతంత్ర' వారపత్రికలో శ్రీశ్రీ చేత ఆత్మకథ రాయించడం, అది సంచలనాలకు గురికావడం, 'అనంతం' ఆత్మచరిత్రాత్మక కథనం పేరుతో పుస్తకంగా రూపొందడం అందరికీ తెలిసిందే. కవిత్వాన్ని, పాత్రికేయ వృత్తిని జోడుగుర్రాల్లా స్వారీ చేసిన కవి మరొకరు కనిపించరు. వజ్రానికి బహుకోణాలు ఉన్నట్టు దేవిప్రియ సాహితీ, వృత్తిగత, వ్యక్తి జీవితంలో అనేక పార్శ్వాలు తళుక్కున మెరుస్తాయి. అవేమీ ఆయనకు అలవోకగా సిద్ధించినవి గావు. ఎప్పటికప్పుడు తనను తాను వాటి కోసం సిద్ధం చేసుకుంటూ, అందివచ్చినప్పుడు సంతృప్తిపడీ, కలిసిరానప్పుడు నిర్వేదపడీ కాకుండా ఒక స్థితప్రజ్ఞత్వంతో దాన్ని సాధించుకున్నాడు.*

*పైకి ఏమీ పట్టించుకోనట్టు ఉండే ఈ కవిలో ఇన్ని ఎలా సిద్ధించాయి అంటే, అది నిత్యం లోపల రగిలే నిప్పు- అది కవిత్వమా! జర్నలిజమా! సినిమాయా! ప్రయోగమా! కాదు వీటన్నిటినీ మించి వాటిని తాను సాధించగలననే ఒక ధీమా! ఒక నమ్మకం! ఒక విశ్వాసం! అది దేవిప్రియ కలిగి ఉండటమే కాదు, దశాబ్దాల తెలుగు సాహితీ కళా ప్రపంచాలకు కలిగించాడు, నిరూపించాడు. ప్రజావాగ్గేయకారుడు గద్దర్ మీద రూపొందించిన 'ప్రజాయుద్ధనౌక గద్దర్' లాంటి డాక్యుమెంటరీ మళ్లీ మళ్లీ మనం నిర్మించుకోగలమా అనిపిస్తుంది.*

*పైగంబర కవులతో ప్రారంభం అయిన ఆయన కవితా ప్రస్థానం 'అమ్మ చెట్టు' నుండి మొదలుపెట్టి... 'ఇంకొకప్పుడు' వరకూ దాదాపు పది సంపుటాలకు విస్తరించింది. దినపత్రికలలో 'రన్నింగ్ కామెంట్రీ' ద్వారా అశేష ప్రజానీకానికి చేరువయ్యాడు. 2017లో 'గాలిరంగు' కవితాసంపుటికి కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. ఇలా ఆయన ప్రతిభ బహుముఖ రంగాలకు విస్తరించింది.*

*69వ ఏట నవంబర్ 21న హైదరాబాద్‌లో మరణించిన దేవిప్రియకు నివాళిగా ఈ కవిత.*

# Vadilal
## Ice creams

## రుచికరమైన అనుభూతి

• • •

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.




* జీడిగుంట రామచంద్రమూర్తి

# పునరపి జననం

అప్పుడే తెల్లవారింది!

హాల్లోకి వచ్చి నా శ్రీమతి ఇచ్చిన బెడ్ కాఫీ తాగుతూ దినపత్రిక తిరగేస్తున్నాను- ఇంతలో నా 'సెల్‌ఫోను' రింగైంది... 'ఆన్' చేసి 'హలో' అన్నాను.

"నేనేనోయ్"... అవతలి గొంతు వినిపించింది.

అది నా ఆత్మీయ మిత్రుడు రాఘవ కంఠస్వరం. మా రెండు కుటుంబాల మధ్యా మూడు దశాబ్దాల స్నేహ బాంధవ్యాలున్నాయి. ఆ కారణంగా, ఒకే వీధిలో చెరో అపార్ట్‌మెంటూ కొనుక్కుని స్థిరపడిపోయాం!





*జీడిగుంట రామచంద్రమూర్తి స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు. విద్యార్థి దశలోనే ఆయన 'విజయ చంద్రిక' పేరుతో చేతిరాత పత్రికను నిర్వహించారు. 1960 నుంచి కథారచన ప్రారంభించారు. సుమారు 400 కథలు రాశారు. పలు నవలలు, నాటకాలతో మొత్తం 19 పుస్తకాలు రచించారు. దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన అమెరికా అబ్బాయితో సినిమా కథా రచయితగా వెండితెరకు పరిచయమయ్యారు. 1971లో ఆలిండియా రేడియోలో చేరి 1997లో పదవీ విరమణ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015లో హంస అవార్డుతో సత్కరించింది. ఆయన రాసిన పలు రేడియో నాటికలకు నంది అవార్డులు వచ్చాయి. 2018లో రావూరి భరద్వాజ పురస్కారాన్ని అందుకున్నారు. వారికి నివాళిగా ఈ కథ...*

"చెప్పు రాఘవా! పొద్దున్నే ఫోన్ చేశావ్... ఏమిటి సంగతి?" అడిగాను.

"మా అమ్మను తీసుకుని ఓంకారేశ్వరం, ఉజ్జయినీ యాత్రలకు వెడుతున్నాం... నువ్వు కూడా మాతో రావాలి!" చెప్పాడు రాఘవ.

నాకు ఆశ్చర్యం కలిగింది. ఎక్కడ హైదరాబాదూ ఎక్కడ ఉజ్జయిని? ఎనభై అయిదు సంవత్సరాల వయసు పైబడిన తన తల్లిని అంత దూరం ఎలా తీసుకువెళ్లగలుగుతాడో నాకు అర్థం కాలేదు... పైగా ఆవిడ ఈమధ్యనే తీవ్రమైన అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరితే డాక్టర్లు వారంరోజులపాటు వెంటిలేటర్ అమర్చి మరీ చికిత్స చేశారు. తర్వాత ఆవిడ కొంచెం తేరుకున్నాక మరో పది రోజులు ఐసీయూలో వుంచి, అప్పుడు డిశ్చార్జ్ చేశారు. అయినా ఆవిడ నడవలేని స్థితిలో వున్నారు. ఇంట్లో సైతం చక్రాల కుర్చీలో తిరుగుతున్నారు!

"ప్రయాణం విమానంలోనా?" నా అనుమానాన్ని నివృత్తి చేసుకోవాలని అడిగాను.

"కాదోయ్ రైల్లోనే! హైదరాబాద్ నించి 'అజ్మీర్ ఎక్స్‌ప్రెస్'లో ఖాండ్వా వెడితే అక్కణ్ణించి ఏ.సి. వ్యాన్ మాట్లాడుకుని, ఆ రెండు జ్యోతిర్లింగాలతో పాటూ చుట్టుపక్కల వున్న పుణ్యక్షేత్రాలు కూడా చూసుకుని వారంరోజుల్లో తిరిగి వచ్చేయచ్చు!" వివరించాడు రాఘవ.

రాఘవ తండ్రి సుబ్బారావుగారు శివభక్తులు. కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేసి ముప్ఫయ్ ఏళ్ల క్రితం ఎప్పుడో పదవీవిరమణ చేశారు... ఆ తర్వాతనే ఆయనకు దైవభక్తీ, పుణ్యక్షేత్రాల సందర్శన పట్ల ఆసక్తి పెరిగాయి. భార్యను వెంటపెట్టుకుని, దేశవ్యాప్తంగా వున్న యాత్రాస్థలాలతోపాటు, కొన్ని జ్యోతిర్లింగాలనూ, శక్తిపీఠాలనూ కూడా దర్శించుకున్నారు. కానీ ఉజ్జయినీ, ఓంకారేశ్వర్ క్షేత్రాల్ని చూడకుండానే కన్ను మూశారు. ఇప్పుడు ఆ రెండింటినీ వాళ్లమ్మగారికి చూపించాలన్నది రాఘవ కోరిక!

"మరి మీ అమ్మగారు అంత దూరం ప్రయాణం చేయగలరా?" అడిగాను.

"డాక్టరుగారికి చెప్పానోయ్! అంత దూరం తీసుకువెళ్లటం మంచిది కాదని అన్నారు. కానీ అమ్మ తన పట్టు వదలటం లేదు... పోనీ విమానంలో వెడదామా అని అడిగితే తనకు భయం అంటోంది... అంతా ఆ పరమేశ్వరుడే చూసుకుంటాడు, అని ధైర్యం చెప్తోంది. మా నాన్నగారు పోయేముందు ఎలాగైనా సరే అమ్మని ఆ రెండు క్షేత్రాలకూ తీసుకెళ్లి జ్యోతిర్లింగాల దర్శనం చేయించమని చెప్పిన సంగతీ నేను తప్పకుండా తీసుకెడతానని ఆయనకు మాట ఇచ్చిన సంగతీ నీకు ఇదివరకోసారి చెప్పాను! అమ్మకు సీరియస్ అయి ఆస్పత్రిలో చేరినపుడు నేను ఆ మాట ఎక్కడ తప్పుతానో అనే భయంతో ఆ పరమేశ్వరుణ్ణి వేడుకున్నాను కూడా! అందుకేనేమో, అమ్మ ఆరోగ్యాన్ని పుంజుకుని క్షేమంగా ఇంటికి తిరిగొచ్చింది. ఇప్పుడైనా తీసుకు వెళ్లకపోతే ముందు ముందు నాకూ కష్టం కావచ్చు!" చెప్పాడు రాఘవ.

"మీ అబ్బాయీ, కోడలూ వస్తున్నారా?" వెంటనే ప్రశ్నించాను.

"లేదోయ్! నా కోడలుకి నెలలు నిండాయి కదా? ఇంక ఇరవై రోజుల్లో కాన్పు కావచ్చునని డాక్టరు

చెప్పింది. అందుకే మా అబ్బాయి రాలేకపోతున్నాడు. నేను మాత్రం భారమంతా ఆ శివుడి మీదనే వేసి బయల్దేరాలనుకుంటున్నాను. మా తమ్ముడూ భార్యా మాతో వస్తారు... మూడేళ్ల క్రితం మేం కర్నాటకలోని పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లినపుడు నువ్వూ నీ భార్యా మాతో వచ్చారు... ఆ తర్వాత తమిళనాడులోని దేవాలయాల్ని కూడా మనం చూసొచ్చాం! ఇప్పుడు కూడా మీరు మాతో వస్తే నాకు మానసికంగా, కొండంత ధైర్యంగా వుంటుంది!'' నా ఆలోచనల్లో నేనుండగా రాఘవ మళ్లీ చెప్పాడు.

"ఎపుడు వెడదామంటావ్?'' అడిగాను.

"నిన్నరాత్రి నెట్‌లో చూశా! పదిహేను రోజుల తర్వాత సెకండ్ ఏసీ బెర్తులు ఖాళీగా వున్నాయి. నువ్ వస్తానంటే నీక్కూడా బుక్ చేసేస్తాను. మధ్యప్రదేశ్ టూరిజం వాళ్లకి ఫోన్‌చేసి ఖాండ్వా నుంచి ఏసీ వ్యాను ఏర్పాటుచేయమని చెప్తాను!''

"ఓకే! పుణ్యక్షేత్రాల సందర్శన కూడా రాసిపెట్టాలంటారు! ఏర్పాట్లన్నీ నువ్వు చేస్తుంటే రావటానికి మాకు అభ్యంతరం ఏముంటుంది? మా ఇద్దరికీ కూడా టిక్కట్లు బుక్ చేసేయ్! ఎంతయిందో చెప్పు... సాయంత్రం మనం కలిసినపుడు ఇచ్చేస్తాను!'' చెప్పాను.

రాత్రి ఎనిమిదిన్నరకు హైదరాబాదు స్టేషన్ నించి బయల్దేరిన అజ్మీర్ ఎక్స్ ప్రెస్ మర్నాడు పొద్దున్న తొమ్మిదిన్నరకు ఖాండ్వాలో ఆగింది.




రాఘవ అమ్మగార్ని, అతనూ అతని తమ్ముడు శివరాం చెరోవైపునా చేతులు పట్టుకుని జాగ్రత్తగా రైలు దింపి, తమ వెంట తెచ్చిన చక్రాల కుర్చీలో కూర్చోపెట్టారు. ఆ కుర్చీని శివరాం తోసుకువస్తూంటే... మేమందరం స్టేషన్ బయటకు నడిచాం. అక్కడ మా కోసం సిద్ధంగా వున్న ఏసీ వ్యానులో ఎక్కి ఓంకారేశ్వర్‌కి ప్రయాణమయ్యాం! సుమారు తొంభై కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లో చేరుకున్నాం. అప్పటికే అక్కడి పర్యాటకశాఖ వాళ్లు మాకోసం రిజర్వ్ చేసిన ఏసీ గదుల్లో చోటుచేసుకున్నాం.

ఒంటిగంటకు భోజనం ముగించుకుని తర్వాత కాసేపు విశ్రాంతి తీసుకుని ఓంకారేశ్వర క్షేత్రానికి బయల్దేరాం! వ్యాను నర్మదానదికి ఇవతలి ఒడ్డున ఆగింది. నదిలో ప్రదక్షిణ చేస్తూ అవతలి తీరానికి వెళ్లి... అక్కడ కొండమీద వెలసిన జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవాలన్నది అమ్మ కోరిక.

ఆ కోరిక తీరాలంటే, ముందుగా వ్యాన్ ఆగిన స్థలంనించి, సుమారు వంద అడుగులు దిగువనున్న నదీతీరానికి చేరాలి. రాఘవ అమ్మగారు నడవలేరు.

రాఘవకి కూడా నడవటం కష్టమే! నాలుగేళ్ల క్రితం కుడికాలు మడమభాగంలోని ఎముక పెరిగితే దానికి అతను ఆపరేషన్ చేయించుకున్నాడు. అప్పటి నించీ కొంచెం కుంటుతూ నడుస్తున్నాడు. దూరాభారాలయినా, ఎత్తుపల్లాలయినా ఓ మనిషి భుజంపై చేయివేసి నడవాల్సిన పరిస్థితి అతనిది! అయినా రాఘవ వెనుకడుగు వేయలేదు... తల్లికోసం ఏం చేయటానికైనా సిద్ధపడి వున్నాడు.

ఏ తండ్రైనా తన పిల్లలకు తల్లిని ప్రేమించి గౌరవించమనే చెప్తాడు తప్ప తన తదనంతరం ఆమెను ఏ వృద్ధాశ్రమానికో పంపించమని చెప్పడు కదా! అందుకే రాఘవ ఎంతటి కష్టాన్నైనా ఓర్చి తల్లిని ఆలయంలోకి

తీసుకెళ్లాలనే దృఢంగా నిర్ణయించుకున్నాడు. అక్కడున్న నలుగురు మనుషుల్ని పిలిచి ఆమెకోసం డోలీని ఏర్పాటుచేశాడు.

వాళ్లు నలుగురూ ఆమెను అందులో కూర్చోబెట్టి నదీతీరానికి తీసుకొచ్చి అక్కడ వున్న మరనావలోకి ఎక్కించారు. ఆవలి తీరానికి చేరుకున్నాక అందరం కొండమీదకు వెళ్లి ఆలయంలోకి ప్రవేశించాం. ఆరోజు పౌర్ణమి కావటం వల్ల అప్పుడప్పుడే పడమటి దిక్కున చంద్రోదయం అవుతోంది. ఆ లేత వెన్నెలకాంతిలో నెమ్మదిగా నడుస్తూ గర్భాలయం చేరుకుని అక్కడ నేలబారున వున్న జ్యోతిర్లింగాన్నీ ఆ వెనుకనే వున్న పార్వతీదేవి విగ్రహాన్ని దర్శించుకున్నాం! తిరిగి నావ ఎక్కి బయల్దేరిన చోటుకే చేరుకుంటూ దారిలో వున్న అన్నపూర్ణా ఘాట్‌నీ, ఆ దగ్గర్లోనే ఆదిశంకరాచార్య అలనాడపుడో ప్రతిష్ఠించిన శివలింగాన్ని చూశాం.

రాత్రి ఎనిమిదయ్యేసరికి మళ్లీ మేం బసచేసిన హోటల్ గదులకు చేరుకున్నాం!

మర్నాడు పొద్దున్నే ఎనిమిదింటికి ఓంకారేశ్వర్ నించి ఉజ్జయినికి ప్రయాణమయ్యాం. డెబ్బై కిలో మీటర్లు దాటింతర్వాత దారిలో మహేశ్వరం చేరుకుని అక్కడ వున్న రాజరాజేశ్వర ఆలయంలో స్వామిని దర్శించుకుని ఇండోర్ మీదుగా ఉజ్జయిని పట్నంలో ప్రవేశించాం!

ఉజ్జయినీలో వెలసిన మహాకాళేశ్వర జ్యోతిర్లిం గాన్ని తెల్లవారుఝామున వెళ్లి దర్శించుకునేందుకు వీలుగా పర్యాటకశాఖ సిబ్బంది ఆరోజు మధ్యాహ్నమే మాకోసం తీసుకున్న ప్రవేశపత్రాలు ఇచ్చారు. రాత్రి పడుకునే ముందు రెండు గంటలకు అలారం పెట్టుకుని లేచి, గబగబా స్నానాలు ముగించి ఆలయానికి చేరుకున్నాం!

తిరుమలకొండ మీద వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు ఎందరో కంపార్ట్‌మెంట్లలో కూర్చుని నిరీక్షణ చేసేలా... అప్పటికే వేలాదిమంది భక్తులు వరుసల్లో నిలబడి వున్నారు. మేం చేరేసరికి అయిదు వరుసలు నిండి వుండటంతో ఆరో వరుసలో నిల బడ్డాం! అయితే నడవలేని వృద్ధుల కోసం చక్రాల కుర్చీలో అలాంటివారిని తీసుకు వెళ్లేందుకు ఒక్కర్ని మాత్రం వేరే ద్వారం గుండా అనుమతిస్తున్నారు. రాఘవ తన తల్లిని అలా కుర్చీలో కూర్చోపెట్టి దాన్ని తోసుకుంటూ ముందుగానే గర్భాలయం వైపు వెళ్లి పోయాడు. తర్వాత అరగంటకు వరుసల్లో నిలబడిన వారిని వదలసాగారు. తిరుమల ఘాట్ రోడ్డులో వుండే ఎత్తుపల్లాలవంటి దారిలో సుమారు ఒక కిలోమీటరు దూరం నడచి ఆలయ గర్భగుడి దగ్గరకు వెళ్లాం!

లోపల జరుగుతున్న అభిషేకాన్నీ, ఆలం కారాన్నీ, భస్మహారతిని అందరూ చూసేందుకు వీలుగా ఆలయంలో అక్కడక్కడ టీవీ సెట్లు అమర్చారు. ఒక టీవీ సెట్టుకి దగ్గరగా వున్న మెట్ల మీద మేం కూర్చున్నాం. అప్పటికి అభిషేకం పూర్తయి అలంకరణ ప్రారంభమైంది. గర్భాలయంలో మధ్యగా వున్న నల్లని శివలింగానికి ఒక పూజారి తెల్లని విభూతితో కళ్లు, ముక్కు, చెవులూ, నోరూ అన్నింటినీ తీర్చిదిద్దారు. తర్వాత మరో పూజారి ఒక పలుచని బట్టలో బూడిదను మూటగా కట్టుకొచ్చి దాన్ని ఆ లింగంపై చల్లటం ప్రారంభించాడు. పూర్వం ఒకప్పుడు అక్కడికి దగ్గర్లో వున్న స్మశానంలో దహనమైన మనిషి తాలూకు బూడిదను తెచ్చి చల్లేవారట! ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పి ఆవు పేడతో చేసిన పిడకల్ని కాల్చి వాటి నించి వచ్చిన బూడిదను చల్లుతున్నారని ఎవరో చెప్తుంటే విన్నాను!

అలా బట్టలోని భస్మాన్ని చల్లుతున్నంతసేపూ గర్భాలయంలో డమరుకాలు మారుమోగాయి! ఎవరో శంఖారావం చేశారు. తర్వాత మరో పూజారి ఎడంచేత్తో గంట మోగిస్తూ, కుడిచేత్తో లింగానికి హారతి ఇచ్చాడు. గర్భగుడి వెలుపల కూర్చున్న భక్తులందరూ, ఆ దృశ్యాన్ని టీవీ సెట్లలో చూస్తూనే పరవశంతో చప్పట్లు కొడుతూ శివనామస్మరణ చేశారు. ఆ సన్నివేశం నన్నెంతో మైమరిపించింది.

హారతి పూర్తికాగానే అందరితోపాటు మేం కూడా లేచి జ్యోతిర్లింగాన్ని దగ్గరగా దర్శించుకుంటూ, వరుసలో నడుస్తూ తిరిగి వ్యాన్‌లో కూర్చుని కాళేశ్వర ఆలయంలో ఆ జ్యోతిర్లింగాన్ని చూసినపుడు కలిగిన

అనుభూతుల్ని చెప్పుకుంటూ హోటల్‌కి బయల్దేరాం!

"మీ అందరికంటే నేను చాలా అదృష్టవంతుణ్ణి... తెలుసా?" అన్నాడు రాఘవ అంతలో హఠాత్తుగా.

"ఎందుకనీ?"... అడిగాను నేను.

రాఘవ చెప్పటం ప్రారంభించాడు.

"అమ్మని చక్రాలకుర్చీలో కూర్చోపెట్టి గర్భాలయం వైపు తీసుకెళ్లటం నాకు ఎంతో కష్టమైంది. ఆ ఎత్తుపల్లాల దారిలో, కుంటికాలుతో అంత దూరం నేను నడవలేకపోయాను.

"కొంతదూరం వెళ్లేసరికి నా ఒళ్లంతా చెమటలు పోశాయి. ఆయాసం కూడా వచ్చింది. నాకు ఏదో అయిపోతోందన్న భావన కలిగింది. ఏం చేయాలో తోచలేదు. సహాయం చేయమని ఎవర్నీ అడగలేని పరిస్థితి! సరిగ్గా అదే క్షణంలో నా పక్కనే నడుస్తున్న ఓ యాభై సంవత్సరాల వ్యక్తి, 'మీ కుర్చీని నేను నడిపిస్తాను... మీరు నాతో పక్కనే నెమ్మదిగా రండి సార్,' అంటూ హిందీలో చెప్పి కుర్చీని పట్టుకున్నాడు!

"నా ప్రాణం లేచొచ్చింది. కుర్చీని అతనికి అప్పగించి, దాని పక్కగా నడుస్తూ తిన్నగా గర్భాలయం ముందుకు చేరుకున్నాను. శివలింగానికి ఎదురుగా అమ్మ కూర్చున్న కుర్చీని నిలబెట్టి 'అభిషేకం చేస్తారా,' అని అడిగాడు. 'నేను చెంబు తీసుకురాలేదు... నీళ్లు ఎలా వస్తాయి?' అన్నాను. వెంటనే అతను ఆలయం లోపలకు వెళ్లి ఎవరినో అడిగి చెంబు తీసుకుని, పక్కనే వున్న బిందెలోని నీళ్లు తెచ్చి నాకు అందించాడు. లోపల అభిషేకాలు చేస్తున్న వారితో, 'ఈయన వి.ఐ.పి. 11, దారి ఇవ్వండి,' అని చెప్పి నన్ను శివలింగం సమీపానికి తీసుకెళ్లాడు... నేను ఆ నీళ్లు లింగంపై పోస్తూ చేత్తో కడుగుతూంటే విచిత్రమైన అనుభూతి కలిగింది. అమ్మ వెంట రావటం వల్లనే నాకు ఆ అదృష్టం కలిగిందనుకున్నాను.

"హారతి జరుగుతున్నంతసేపూ ఆ వ్యక్తి ఎక్కడున్నదీ కనిపించలేదు. అది పూర్తికాగానే మళ్లీ వచ్చి అమ్మ కూర్చుని వున్న కుర్చీని పట్టుకున్నాడు. ఆలయంలోంచి బయటకు వచ్చాక అతనికో అయిదు వందలివ్వాలని చూస్తే... మళ్లీ అతను కనిపించలేదు!"... చెప్పటం ముగించి నావైపు చూశాడు రాఘవ.

"మొత్తానికి నీ మాతృభక్తి కారణంగానే... పరమశివుడు నీకు ఆ అవకాశాన్ని కల్పించి వుంటాడు!"... అన్నాను నేను.

"మాతృభక్తి మాత్రమే కాదయ్యా! పితృభక్తి కూడా కారణమే! వాళ్ల నాన్నగారి మాటంటే వాడికి వేద వాక్కు... అసలు ఇంత కష్టతరమైన ప్రయాణం నాతో చేయించటమే గొప్ప విషయం..." అన్నారు రాఘవ అమ్మగారు.

"మొత్తానికి మన ఉజ్జయిని యాత్ర సఫలమైంది!" అంటూ చప్పట్లు కొట్టాడు శివరాం.

మర్నాడు రాత్రి యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌లో అందరం హైదరాబాదుకి తిరుగు ప్రయాణమయ్యాం!

*

హైదరాబాద్ చేరుకున్న నాలుగోరోజు పొద్దున్న పదిగంటల వేళపుడు రాఘవ ఫోన్ చేశాడు.

"పొద్దున్న మా కోడలుకి నొప్పులు వస్తే... అబ్బాయి హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు... కాసేపట్లో పురుడు రావచ్చునట! నువ్వు మా ఇంటికి వస్తే, ఇద్దరం కలసి హాస్పిటల్‌కి వెళ్లి మా 'నాన్న'ని చూసొద్దాం!" అన్నాడు.

"మీ నాన్ననా?... అదేమిటీ?"... అర్థంకాక అడిగాను.

"అదేనోయ్! నా కోడలుకి, మా నాన్నే కొడుకుగా పుట్టబోతున్నాడు!"

"నీకెలా తెలును?... అసలు అబ్బాయి పుడతాడో, అమ్మాయి పుడుతుందో తెలుసుకునేందుకు స్కానింగ్ చేయించావా అని ఆ మధ్య అడిగితే లేదని ఇదివరకే చెప్పావ్ కదా?" అడిగాను.

"రైటే!... కానీ రాత్రి నాకు ఓ అద్భుతమైన కల వచ్చిందోయ్! ఆ కలలో మా నాన్నగారు కనిపించి, తనే నా కోడలుకి కొడుకుగా పుట్టబోతున్నానని చెప్పారు! ఇంకా చాలా విషయాలు చెప్పారులే! నువ్వోసారి వీలు చేసుకుని వస్తే... ఆ కల తాలూకు కబుర్లన్నీ

చెప్తాను... అప్పటికి నాకు మనుమడు పుట్టేస్తాడు... ఇద్దరం ఆస్పత్రికి వెళ్లి చూసొద్దాం!" హుషారుగా అన్నాడు రాఘవ.

రాఘవ చెప్పిన విషయం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కలలో తన తండ్రి కనిపించి, తనే తన కొడుకుకి కొడుకుగా పుట్టబోతున్నట్టు చెప్పటం ఏమిటి? ఆ చెప్పిన మాటను ఇతను నమ్మటం ఏమిటి? చాదస్తం అనుకోవాలో, నమ్మకమేనని అనుకోవాలో అర్థం కాలేదు. పైగా కల తాలూకు కబుర్లన్నీ చెప్తానంటున్నాడు... అవేమిటో తెలుసుకోవాలన్న కుతూహలంతో, మధ్యాహ్నం రెండింటికి బయల్దేరి వాళ్లింటికి వెళ్లాను.

"రావోయ్! ఇంతకుముందే ఆస్పత్రి నించి మా రాజా ఫోన్ చేశాడు... మా నాన్న పుట్టేశాడు. నేను ఆస్పత్రికి బయల్దేరబోతున్నాను... సమయానికి నువ్వొచ్చావ్... పద వెడదాం!" అన్నాడు రాఘవ నన్ను చూడగానే.

"అదిసరే! నీకు వచ్చిన కల గురించిన విషయాలేవో చెప్పాలన్నావ్ ...!" కారెక్కి కూర్చోగానే రాఘవని అడిగాను.

"పదిహేను రోజుల క్రితం మనం ఉజ్జయిని వెళ్లినపుడు... నేను మా అమ్మ కూర్చున్న కుర్చీని నడపలేక అవస్థపడుతూంటే... ఎవరో వ్యక్తి వచ్చి నాకు సాయపడ్డాడని చెప్పాను... గుర్తుందా?" అడిగాడు రాఘవ.

"ఆఁ!... గుర్తుంది!" చెప్పాను.

"ఆ వ్యక్తి ఎవరో కాదు... మా నాన్నగారే!"

నేను ఆశ్చర్యచకితుడనయ్యాను.

"ఆ విషయం కలలో కనిపించిన మీ నాన్నగారు చెప్పారా?" అడిగాను వెంటనే.

"అవును... ఆయనే చెప్పారు! మా అమ్మని ఆ జ్యోతిర్లింగాల యాత్రకు తనే తీసుకుని వెళ్లాలనుకున్నారట ...

కానీ అది జరుగకుండానే ఆయన కన్నుమూశారు. అప్పటినుంచీ ఆయన ఆత్మకి శాంతిలేక పరిభ్రమిస్తూనే వుంది... ఆరోజు నేను ఆ ఎత్తుపల్లాల దారిలో నడవలేక ఒళ్లంతా చెమటలు పట్టి స్పృహ కోల్పోయే స్థితికి చేరినపుడు నా పక్కనే నడుస్తున్న ఆ వ్యక్తిలో తన ఆత్మ ప్రవేశించి నాకు సహాయం చేసిందట!"

రాఘవ అలా చెప్తుంటే నా ఒళ్లు గగుర్పొడిచింది.

"నిజమా!" అడిగాను.

"నూటికి నూరుపాళ్లూ నిజం... భగవద్గీతలో శ్రీకృష్ణుడు 'ఆత్మకు మరణం లేదనీ, శస్త్రాలు ఛేదించలేనిదీ, అగ్ని దహింపజాలనిదీ ఆత్మ ఒక్కటే'ననీ చెప్పలేదూ!... అందుకే నాకు నమ్మకం కలిగింది," అన్నాడు రాఘవ దృఢమైన స్వరంతో.

"ఆయన ఇంకా ఏమన్నారో తెలుసా? ఎంతో శ్రమకోర్చి అమ్మను యాత్రకు తీసుకెళ్లిన నా రుణం తీర్చుకోవటం తమ కర్తవ్యమన్నారు... నా కొడుక్కి తాను కొడుకుగా పుట్టి ఆ రుణం తీర్చుకుంటానన్నారు."

"ఎక్కడైనా... తండ్రి రుణాన్ని కొడుకులు తీర్చుకుంటారు కానీ, మనుమలు తీర్చుకుంటారా? అతిశయోక్తి కాకపోతే" అడిగాను.



"అదే మాట నేను అడిగాను! కానీ ఆ అవకాశం నాకు లేదుగా... అయితే నేను కూడా మా నాన్నగారి లాగా ఏ తొంభైఏళ్లో బ్రతికితే, అప్పటికి నా మనుమడు పాతికేళ్లవాడవుతాడు కదా... ఆ పాతికేళ్లూ నాతోనే వుండి నా ముద్దుముచ్చటలు తీరుస్తానన్నారు. నా వృద్ధాప్యంలో నేను ఎక్కడకు వెళ్లినా నా చేయి పట్టుకుని నాతో నడుస్తానన్నారు ! అంతేకాదు. ఆయన పోయాక నేను మా అమ్మకి ఎలా ఆధారమయ్యానో, అలాగే వయసు మీదపడిన నాక్కూడా, ఆయన ఆధారంగా ఉండి నా ఋణం తీర్చుకుంటానని చెప్పారోయ్."

రాఘవ అలా చెప్తుంటే అతని కంఠం గాద్గదిక మైంది. అంతలో కారు ఆస్పత్రికి చేరుకుంది... ఇద్దరం కారు దిగి మెటర్నిటీ వార్డులోకి చేరుకునేసరికి... అక్కడ శివరాం, అతని భార్యా ఎదురయ్యారు.

"బాబు ఎలా వున్నాడు రా!" ఎదురొచ్చిన శివరాం భుజం మీద చేయి వేస్తూ, కొంచెం ఆతృతతో అడిగాడు రాఘవ.

"నీ కల నిజమైంది అన్నయ్యా! బాబుకి అన్నీ నాన్నగారి పోలికలే!" చెప్పాడు శివరాం ఉత్సాహంగా.

*

బాబు పుట్టిన పదకొండవ రోజున బారసాలకి... నేనూ నా భార్యా కలసి రాఘవ ఇంటికి వెళ్లాం. టేప్ రికార్డర్‌లో సన్నాయి వాద్యం వినవస్తుంటే పూజారి గారు మంత్రాలు చదువుతున్నారు. పీటల మీద రాఘవ కొడుకు రాజా అతని భార్య రమ కూర్చుని వున్నారు.

నామకరణం చేసే శుభముహూర్తం సమీపించింది. ఓ వెండి కంచం నిండుగా బియ్యం పోసి... కంచం చుట్టూ పసుపుకుంకుమల్ని పూసి దాన్ని రాజాకి అందించారు పూజారి.

"అయ్యా! మీ ఇష్టదైవాన్ని మనసులో ప్రార్థించుకుని... బిడ్డకు పెట్టబోయే పేరుని పైకి ఉచ్ఛరిస్తూ... చూపుడువేలితో ఆ పేరుని ఆ బియ్యంలో రాయండి!" అన్నారు.

బారసాల ఉత్సవాన్ని చూసేందుకు వచ్చిన బంధుమిత్రులంతా ఆసక్తిగా రాజావైపు చూశారు. అతను రెండు క్షణాలు కళ్లు మూసుకుని, తర్వాత కంచంలో వున్న బియ్యంలో తన చూపుడివేలితో రాస్తూ ... పేరులోని ఆ అక్షరాల్ని పైకి ఉచ్ఛరించాడు.

"సు... బ్బా... రా... వు"

అంతవరకూ ఆసక్తిగా అతనివైపే చూసిన వారందరూ అప్పుడు ఆశ్చర్యంగా చూశారు.

"అదేమిటోయ్ రాజా! అంత పూర్వకాలం నాటి పేరు పెట్టావ్?" అడిగాను నేను.

"కాలాలు మారినా బంధుత్వాలు మారవుకదా అంకుల్?... అది మా తాతగారి పేరు! మా నాన్నగారి కలలో తాతగారు కనిపించి, ఆయనే నాకు కొడుకుగా పుట్టబోతున్నట్టు చెప్పారట కదా! కలలు నిజం కాకూడదని ఎక్కడా లేదుగా... బహుశా ఆయనే నా కొడుకుగా పుట్టి వుంటారని నాకూ అనిపించింది..." చెప్పాడు రాజా సంతోషంతో.

"అంటే పునర్జన్మల మీద నీకు నమ్మకం వుందన్నమాట!" అన్నారు అంతా విన్న పూజారిగారు.

"మీరే అలా అడిగితే ఎలా పూజారయ్యగారూ! భగవద్గీతలో సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణ పరమాత్ముడే చెప్పాడుగా... 'జాతస్య హి ధృవో మృత్యుః ధృవం జన్మ మృతస్యచ' అని! పుట్టినవారికి మరణం తప్పదు... మరణించిన వారికి పునర్జన్మ తప్పదు!" అన్నాడు రాఘవ.

ఆ మాటలు వింటున్న రాఘవ తల్లిగారి కళ్లు చెమ్మగిల్లాయి. -

"అమ్మా! నా మనవడికి నాన్నగారి పేరు పెట్టడం నీకు సంతోషంగా లేదా," అని అడిగాడు రాఘవ.

"సంతోషంగానే వుంది నాన్నా. వాణ్ణి నా ఒళ్లో కూర్చోపెట్టుకుని బుగ్గలమీద మునివేళ్లతో నిమురుతూ ముద్దుపెట్టుకోవాలని కూడా ఉంది. కానీ ఇంతమంది ముందు అలా చేస్తే సిగ్గనిపిస్తుంది కదా!" అన్నారు రాఘవ అమ్మగారు.

ఆ మాటలు విని అక్కడున్న బంధుమిత్రులంతా తనివితీరా నవ్వుకున్నారు. ❋

# అందని సిగ

"హెలో!"

"హెలో" నవ్వుతూ పలికింది సునీత. సునీతని చూస్తే ఎవరికైనా హెలో అనాలన్పిస్తుంది.

మరి సుధీర్‌కనిపించడంలో విశేషం విచిత్రం వింతల్నో.

"ఏంటిలా బయల్దేరారు?" అన్నాడు మాట కలుపుతూ.

"షాపింగ్‌కు," అంది మర్యాదకి.

"ఐసీ ఐ గాట్ నో వర్క్ నౌ. హౌ ఎబౌట్ మేకింగ్ ఎ మూప్ వాకింగ్ ఎ వాక్," లీడ్ తీసుకుని ముందుకు నడిచాడు. టాకింగ్ ఎటాక్ !

"బాగా చదువుతున్నారనుకుంటా!" మళ్లీ తనే అడిగాడు.

"సో... సో..." షాప్‌లోకి నడిచాడు. తను ఏవోఁ ఫ్యాన్సీ సామాన్లు కొంటోంది.

సునీత సామాన్ల వైపు సుదీర్ఘంగ చూస్తోంది.

సుధీర్ సునీతవైపు సుదీర్ఘంగ చూస్తున్నాడు.

ఆమె దృక్కులు స్టైపిన్ స్టైపాట్ :

అతడి చూపులు అప్ ఎండ్ డౌన్ ఆన్ ఎండ్ ఆన్!

బయటకు నడుస్తూంటే,

"ఇట్ సీమ్స్ యూ ఆర్ టూ ప్రెట్టీ టుడే."

"థాంక్స్."

"హౌ ఎబౌట్ హావింగే కప్ ఆఫ్ కాఫీ ఎండ్ ఎ సిప్ ఆఫ్ గాసిప్" ఏడింగ్ ఎస్ టు మైల్స్.

"నో థాంక్స్."

"రియల్లీ యూ ఆర్ ఫెంటాస్టిక్ ఇన్ దిస్ శారీ."

"థాంక్యూ థాంక్యూ! మీ కేం పన్లేదా?"

"నో నో! ఒకే సీ యూ!"

"డామ్ డర్టీ డేమ్ నో. బిచ్! తనే అందమైన దాన్ననుకుంటుంది. వ్యాట్ డస్ షి గాట్ ఎక్సెప్ట్ నథింగ్ సథింగ్." ❀

# అదేమాట

"రావోయ్ రా. దారితప్పి వచ్చావా?"

అంటూలోనికి దారితీసిందావిడ. మౌనంగా అనుసరించాను. దృక్కులు సారించాను నలువైపులా. ఇంట్లో ఎవరూ వున్నట్టులేదు. కుర్చీ చూపించింది కూర్చున్నాను.

"మా రాజు లేడు. అలా బజార్లోకి వెళ్లాడు. ఎప్పుడొచ్చావ్. ఎలా వుంది చదువూ కాలేజీ...?"

అంటూ గుక్క తిప్పుకోకుండా అరవ డబ్బింగ్ సినిమా డైలాగుల్లా మాట్లాడేస్తోందావిడ.

నేను 'ఊఁ ఆఁ' అంటూ బదులిస్తున్నాను.

"ఉండు కాఫీతెస్తా,"నంటూ లోపలి కెళ్లబోయింది.

"అబ్బే అక్కర్లే,"దంటూ మొహమాటపడ్డాను.

"నాదగ్గర మొహమాటమేంటోయ్? ఇంతకీ ఏమేం సినిమాల్చూసారిక్కడ?" అంటూ మాట మార్చి లోపలికి వెళ్లిందావిడ.

మళ్లీ వచ్చి, "ఏమేం సినిమాల్చూసావ్?"

"అబ్బే ఇంకా ఏంలేదండీ."

"ఔన్లే ఇక్కడేం చూస్తావులే. అక్కడైతే మెడికో మెడికోస్టైత్తూ స్టైత్తూ కలిసి సినిమాల కెళ్లొచ్చు అమ్మాయిల్తో. ఇక్కడెవరున్నారు?"

కాఫీ ఇచ్చింది. తాగుతూ...

"మీ సుందరి బాగా చదువుతోందా?" మాట మార్చా.

"ఏదో వానాకాలం. ఈ ఇంటర్ గట్టెక్కాలి. ఆ పైన భ..."

"మీ అమ్మాయికేం క్లాసొస్తుంది. చెప్పిస్తారా ఎం.బి.," మధ్యలో ఆపి,

"సీటురావొద్దూ ?"

"తప్పకుండా వస్తుందండీ, మీ అమ్మాయికి రాకపోవడమేంటి?"

"వస్తే పంపిస్తాం నాయనా."

"దేనికి? అబ్బాయిల్తో సినిమాకెళ్లడానికా?" ❀

శ్రీ అట్లూరి & జలపతి

# బ్యాక్ టు షూటింగ్... కోలుకుంటున్న టాలీవుడ్

ఎనిమిది నెలల సుదీర్ఘ విరామం తర్వాత తెలుగు చిత్రసీమ మళ్లీ షూటింగ్‌లతో కళకళలాడుతోంది. దాదాపుగా ఆగిపోయిన అన్ని సినిమాలు షురూ అయ్యాయి. ఆల్మోస్ట్ హీరోలందరూ బ్యాక్ టు పెవిలియన్ అన్నమాట. కరోనా కేసులు అప్పుడప్పుడే మొదలవుతున్న మార్చి నెలల్లోనే మొదట మెగాస్టార్ చిరంజీవి తన సినిమా షూటింగ్‌ని ఆపేశారు. ఆచార్య సినిమా షూటింగ్‌కి మొదట బ్రేక్ పడింది. ఆ తర్వాత వారంరోజులకే ఇండియా అంతా లాక్‌డౌన్ పడింది. అన్ని కార్యకలాపాలు బంద్. అన్ని సినిమాల షూటింగులు నిలిచి పోయాయి. షూటింగులు లేక, పని దొరక్క... చిత్రసీమపై ఆధారపడ్డ కార్మికులు, చిన్న నటులు, సాంకేతిక నిపుణులు చాలా ఇబ్బందులు పడ్డారు. వీరిని ఆదుకోవడానికి చిరంజీవి ఆధ్వర్యంలో 'కరోనా చారిటీ ఫండ్' ఏర్పాటుచేసి... అందరికి నిత్యావసర వస్తువులు అందచేశారు.




అయితే, ఆగస్టు నాటికే ఇండియాలో మిగతా వ్యాపారాలు మొదలయ్యాయి. షూటింగ్‌లు మాత్రం పున:ప్రారంభం కావడానికి... అక్టోబర్, నవంబర్ వరకు ఆగాల్సి వచ్చింది. తీరా షూటింగ్ మొదలుపెట్టే టైంకి మెగాస్టార్ చిరంజీవి కూడా కరోనా పాజిటివ్‌గా తేలడం ఇండస్ట్రీకి ఒక బ్యాడ్ న్యూస్. ఐతే, మిగతా సినిమాల షూటింగ్స్ మాత్రం యధావిధిగా సాగుతున్నాయి.

## కోవిడ్ 19 ప్రొటోకాల్స్ మధ్య షూటింగులు

కోవిడ్‌కి వ్యాక్సిన్ వచ్చేంతవరకు షూటింగ్‌లు మొదలుపెట్టొద్దనేది మొదట్లో పెద్ద హీరోలు ఆలోచన. ఐతే, వ్యాక్సిన్ రావాలంటే ఇంకో ఏడాది, రెండేళ్లు పట్టేలా ఉంది. అందుకే... షూటింగ్‌లు మొదలు పెట్టారు మన హీరోలు. అయితే, షూటింగ్ లొకేషన్‌లో ఇప్పుడు మాస్కులు, టెంపరేచర్ చూసే పరికరాలు, థెర్మో స్క్రీనింగ్‌లు, శానిటైజర్లు... ఇలా అన్ని రకాల

జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సినిమా షూటింగ్‌లో సోషల్ డిస్టెనింగ్ కుదరదు కానీ మిగతా కోవిడ్ 19 ప్రొటోకాల్స్ అన్నీ పాటిస్తున్నారు. ఖర్చు పెరిగినా... ఇవన్నీ తప్పనిసరి.

### పెద్ద చిత్రాలన్నీ సెట్స్ పైనే!

రాజమౌళి తీస్తున్న భారీ చిత్రం ఆర్.ఆర్.ఆర్. జోరుగా షూటింగ్ జరుపుకుంటోంది. ఎన్టీఆర్, రామ్ చరణ్ షూటింగుల్లో పాల్గొంటున్నారు. ఇటీవలే, ప్రభాస్ ఇటలీ వెళ్లి వచ్చాడు. అక్కడ నెలరోజుల పాటు రాధేశ్యామ్ చిత్రీకరణ జరుపుకొంది. ఈ సినిమాలో ప్రభాస్, పూజా హెగ్డే జంటగా నటిస్తున్నారు. లాక్‌డౌన్ వల్ల హడావిడిగా జార్జియా నుంచి ప్రభాస్, పూజా హెగ్డే మార్చిలో ఇండియాకి అర్థాంతరంగా తిరిగొచ్చేశారు. దాంతో ఆ సీన్లను ఎనిమిది నెలల తర్వాత ఇటలీలో చిత్రీకరించారు. కోవిడ్‌తో అతలాకుతలమైన దేశం ఇటలీ. ఐతే, అక్కడ ఇప్పుడు పరిస్థితులు అన్ని నార్మల్‌కి వచ్చాయి. ఆ ప్రాంతంలోనే ప్రభాస్ షూటింగ్ జరపడం విశేషం.

పవన్‌కళ్యాణ్ కూడా కరోనా, ఆ తర్వాత చాతుర్మాస్య దీక్ష కారణంగా ఎనిమిది నెలలు ఇంట్లోనే ఉన్నారు. నవంబర్ 2 నుంచి ఆయన వకీల్ సాబ్ షూటింగ్ షురూ చేశారు. అల్లు అర్జున్, సుకుమార్ ఏకంగా ఏడాదిపాటు ఖాళీగా ఉండి ఈ నవంబర్‌లో తూర్పు గోదావరి ఏజెన్సీ ప్రాంతాల్లో చిత్రీకరణ మొదలుపెట్టారు. పుష్ప షూటింగ్ ప్రారంభమయింది. నందమూరి బాలకృష్ణ కూడా చాలాకాలం పాటు ఊగిసలాడి... సెట్స్ మీదికొచ్చారు.





నాగార్జున అందరికన్నా ముందే బ్యాక్ టు షూట్ అనడంతోనే... తెలుగు చిత్రసీమలో షూటింగుల హడావిడి కనిపించింది. బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4 కోసం ఆయన అందరికన్నా ముందు మేకప్ వేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత వైల్డ్ డాగ్ షూటింగ్‌లోను పాల్గొని దానికి గుమ్మడికాయ కొట్టారు నాగ్.

టక్ జగదీష్‌తో నాని, నారప్పగా వెంకీ మళ్లీ సెట్స్ పైకి రాగా, శర్వానంద్ కూడా శ్రీకారం చుట్టాడు. నితిన్, నిఖిల్, నాగశౌర్య, నాగచైతన్య, సాయిధరమ్ తేజ్, అఖిల్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రాజ్‌తరుణ్, రవితేజ... ఇలా అందరూ ఎనిమిది, తొమ్మిది నెలల అనంతరం సెట్స్ పైకి వచ్చినవారే. మహేష్‌బాబు, వరుణ్‌తేజ్, విజయ్ దేవరకొండ వంటి స్టార్స్ మాత్రం ఇంకా షూటింగులు ప్రారంభించలేదు.

### రిలీజు ఎప్పుడు?

మొత్తమ్మీద, వర్కర్స్‌కి, ఆర్టిస్టులకు, సాంకేతిక నిపుణలకు మళ్లీ పని దొరుకుతోంది. సినిమాలు ఎప్పుడు విడుదలవుతాయి అనేది ఇప్పుడే చెప్పలేం. సంక్రాంతి నుంచి థియేటర్ల వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందనేది అంచనా. ఆ ఉద్దేశంతోనే... మోస్ట్ ఎలిజిబుల్ బాచిలర్, అరణ్య, రంగ్ దే, క్రాక్ వంటి సినిమాలు సంక్రాంతికి రిలీజ్ అయ్యేలా ముస్తాబు అవుతున్నాయి. ఐతే, ఇప్పటికిప్పుడు, సినిమా థియేటర్ల వ్యాపారం ఎలా ఉంటుందో చెప్పలేం.

సినిమాలపై రెవెన్యూ పక్కన పెడితే, సినిమా ఇండస్ట్రీపై ఆధారపడే వారికి ప్రస్తుతం ఫుల్ పని దొరికింది. షూటింగ్‌లు మళ్లీ మొదలుకావడం ఒక అడుగు. థియేటర్లు ప్రారంభం అయ్యి జనం మునుపటిలా రావడం మొదలుపెట్టినప్పుడే... సినిమా ఇండస్ట్రీ పూర్తిగా కోలుకుంటుంది.

కథ



# అప్పగింత

హిందీ: విజయ్

తెలుగు: పి. శాంతసుందరి





గొప్ప సాహిత్య వారసత్వపు కుటుంబంలో జన్మించిన శాంత సుందరి తొలిరోజుల్లో ఒకటి రెండు కథలతో రచనా ప్రక్రియను ప్రారంభించినా అనువాదకురాలిగానే స్థిరపడ్డారు. తండ్రి కొడవటిగంటి కుటుంబరావు, మేనమామ కొమ్మూరి సాంబశివరావు, అమ్మమ్మ కొమ్మూరి పద్మావతీదేవి. ఇలా వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నప్పటికీ తనదైన ప్రత్యేక శైలితో అనువాదాలను చేశారు. హిందీ-తెలుగు, తెలుగు-హిందీ అనువాదాలతో పాటుగా ఇంగ్లీషు నుంచి విరివిగానే అనువాదాలు చేశారు. దాదాపు అరవై పుస్తకాలు పైగా అనువాదాలు చేసిన అనుభవం వీరిది. ప్రముఖ హిందీ, ఉర్దూ రచయిత ప్రేమ్‌చంద్ సతీమణి శివరాణీదేవి రాసిన గ్రంథాన్ని తెలుగులో 'ఇంట్లో ప్రేమ్‌చంద్'గా అనువాదం చేశారు. దీనికే కేంద్ర సాహిత్య అకాడెమి అనువాద పురస్కారం లభించింది.

ఆ కంపార్ట్‌మెంట్‌లో ఉన్నది ముగ్గురమే. నేనూ, వాళ్లిద్దరూ. బెర్తుమీద పడుకున్న యువతి నాకేసి మళ్లీ చూస్తోంది. జబ్బుగా ఉన్న ఆ యువతి మొహం, సాయంకాలపు నీరెండకి వాడి సూర్యకాంతం పువ్వు లాగా వుంది. ఎముకలు పొడుచు వచ్చినట్టుగా ఉన్న మొహం- బోనీ చీక్స్!

బహుశా ఆరోగ్యంగా ఉన్నప్పుడు కూడా మొహం పల్చగానే ఉండి ఉంటుంది. కానీ తళతళలాడుతూ ఉండి ఉంటుంది. ఆ యువతితో ఉన్న అతను ఆమెని జాగ్రత్తగా బెర్తుమీద పడుకోబెట్టాడు. మెడ వరకూ కప్పిన దుప్పటి మీద ఒక్క ముడత కూడా లేకుండా సర్దాడు. శిక్షణ పొందిన నర్సులు తప్ప అంత చక్కగా పక్కా, దుప్పటీ ఇంకెవరూ వెయ్యలేరు. వంకాయ రంగులో ఉన్న శుభ్రమైన దిండు గలేబు మీద ఉన్న ఆమె మొహం, స్నోవైట్ కథలోని కథా నాయిక మొహంలాగుంది. హఠాత్తుగా కళ్లు తెరిచి, లేచి నిలబడుతుందా అనిపించింది! ఆ ముదురు రంగు దిండు గలేబు మీద ఆమె పాలిపోయిన మొహం ఒక 'కాంట్రాస్ట్'లాగ కనిపించింది. నేరేడు పండు రంగు ప్లేటులో తెల్ల సంపెంగ పువ్వులా వుందామె మొహం!

అతను నా పక్కనే కూర్చుని సిగరెట్టు తాగ సాగాడు. అతనికి ఏ ముప్పై ఏళ్లో ఉండొచ్చు . అతని అందమైన మొహంలో విపరీతమైన అలసట, కళ్లు ఎటో శూన్యంలోకి చూస్తున్నాయి. తన లోపల ఉన్న ఏదో చీకటి సొరంగంలో ప్రయాణం చేస్తున్నవాడిలా, భయం భయంగా కనిపించాడు. కిటికీ బైట చీకటి కన బడుతోంది. ముంబయ్ నగరం బజార్లలోని లైట్లు వెలుగుతున్నాయి. రైల్లు వెళ్లే దిశకి అభిముఖంగా పరిగెత్తుతున్నట్టు కనిపిస్తున్న ఆ లైట్ల వెలుగులో ఆ యువతి అస్పష్టంగా కనిపిస్తోంది. ఆమెనే చూస్తున్న నాకు ఈమెతో నా జీవితం ఏదో విధంగా ముడిపడి ఉందన్న భావన ఎందుకో కలిగింది. నా పక్కన కూర్చున్న యువకుడు ఒకదాని తరవాత ఒకటి సిగరెట్లు కాలుస్తూనే ఉన్నాడు. బహుశా తన భార్య (లేక చెల్లెలా?) ఆరోగ్యం గురించి చాలా విచారంగా ఉండి ఉంటాడు. నాకలాగే అనిపించింది. కానీ మరీ ఫస్ట్‌క్లాసు కంపార్టుమెంటులో అలా వ్యక్తిగత విషయాల గురించి అడగటం మర్యాదకాదు. మన దేశంలో ప్రతి వాళ్లూ పక్కవాడి గురించి తెలుసుకోవా లనే ఆరాటంతోటే బతుకుతూ ఉంటారు మరి. తలుపులకున్న కన్నాల్లోంచి ఇంకోరి జీవితంలో ఏం జరుగుతోందో పిచ్చిగా చూస్తే తప్ప వాళ్ల ఆరోగ్యం కుదుటపడదు. కానీ, పడుకునే లోపల అతను నన్ను పై బెర్త్ తీసుకోమని అడుగుతాడని నాకు తెలుసు. కింది బెర్తు మీద పడుకుంటే అతను మధ్య మధ్య లేచి, ఆ యువతికి ఏం కావాలో చూడటం వీలుగా ఉంటుంది. కానీ ఈమె ఇతని భార్యా, చెల్లెలా? ఈ సందేహం నన్ను పట్టి పీడించసాగింది.

తలుపు తట్టిన చప్పుడయింది. వెయిటర్ తలుపు తీసుకుని లోపలికొచ్చాడు. ఆ యువకుడికి ఫ్లాస్కు ఇచ్చి, తలుపు మళ్లీ వేసి వెళ్లిపోయాడు. అతను సిగరెట్టు కిటికీలోంచి బైట పారేసి, ఫ్లాస్కులో పాలు గ్లాసులో పోశాడు. ఒక మెత్తటి తెల్లని తువ్వాలు ఆమె మెడ చుట్టూ కప్పి, స్పూనుతో ఆమెకి పాలు తాగిం చాడు. కిటికీలోంచి వచ్చే గాలికి ఆమె ముంగురులు మొహం మీద పడసాగాయి. అతను ఎంతో ప్రేమగా వాటిని వెనక్కి తోశాడు. గులాబీ రేకుల్ని చలవరాయి తో చెక్కినట్టున్న ఆమె పెదాలు, పాలు తాగటానికి తెరుచుకుంటున్నాయి. ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఈమె ఇంకా ఎంతో అందంగా ఉండి ఉంటుంది! అనుకు న్నాను.

పెదిమల మీదినుంచి కారిన పాలచుక్కల్ని మెత్తగా తువ్వాలుతో అద్ది, ఆ యువకుడు రహస్యం చెబుతున్నట్టుగా ఆమెతో ఏదో అన్నాడు. ఆమె పెదవులు కూడా కొద్దిగా కదిలాయి. గొంతు తెరవవల సిన అవసరం లేకుండానే వాళ్లు కేవలం పెదిమల కదలికతో ఒకరి మాట ఒకరు అర్థం చేసుకోగలిగారు. అయినా వాళ్లిద్దరికీ ఉన్న బంధుత్వం ఏమిటి... ఇది తెలుసుకోందే నాకు నిద్రపట్టేట్టు లేదు!

పాలు తాగేటప్పుడు ఆ యువతి మెడలో నాకు ఇంద్రధనుస్సు వంపుసొంపులు కనిపించాయి. ఒకవేళ తాంబూలం వేసుకునుంటే పారదర్శకతకి కూడా రుజువు కనిపించుండేది. ఈమె ఆరోగ్యంగా ఉన్నప్పుడు బహుశా ఎగిసిపడే జలపాతంలాగా ఉండి ఉండాలి. ఈమె స్పర్శకోసం హిమాలయాలు ఉవ్విళ్లూరి ఉంటాయి. కాశ్మీరు కుంకుమపువ్వు తోటలు ఈమె అధరాల్లో సువాసనలు వెదజల్లి ఉండాలి. దేవుడు కొందర్ని సృష్టించేటప్పుడు ఎంతో జాగ్రత్త తీసుకుంటాడనుకుంటా. అందుకే శవంలాగా పడివున్న ఈ యువతి శరీరంలో కూడా ఏదో కాంతి మెరుస్తోంది. ఈ యువకుడు ఎంతో అదృష్టవంతుడై ఉండి కూడా పాపం అదృష్టహీనుడే అని అనుకున్నాను.

వెయ్యిమైళ్ల దూరంలో వున్న నా గతం నన్ను బ్రహ్మజెముడు పొదల్లా సునాయసంగా చుట్టుముట్టింది. మార్థా గుర్తొచ్చింది. ఐరిష్ వనిత అయినా గోధుమవన్నె శరీరం... బోనీ చీక్స్... మంచుకురిసే ఆ రోజుల్లో కూడా పెదవులు సువాసనతో నిండి వుండేవి. మరీ దగ్గరకెళ్తే వేడినీటి బుగ్గలో దిగిన అనుభూతి. అలసటంతా క్షణంలో మటుమాయం అయ్యేది.

మధ్యాహ్నం లంచ్ టైమ్‌కి మేమిద్దరం ఆఫీసు నించి ఒకే రెస్టారెంటుకి వెళ్లేవాళ్లం. ఆ రెస్టారెంటు మేనేజరు మార్థా మీద కన్నేశాడు. ఆమె అక్కడ భోజనం చేస్తున్నంతసేపూ అతను తన పనంతా పక్కన పెట్టి, ఆమెనే చూస్తూ కూర్చునేవాడు... లంచ్ టైముకి కావాలనే రెస్టారెంటుకి వచ్చేవాడు. అతను బతిమాలుతున్నట్టుగా ఆమెవైపు చూసేవాడు. ఒకసారి అనుకోకుండా అతను కలుసుకోవడం సంభవించింది. అప్పుడతను ఆమెతో, ఆ ఇండియన్‌తో ఎందుకు స్నేహం చేస్తున్నావని అడిగాట్ట. మార్థా అతన్ని చీదరించుకుందిట. ఆ తరవాత మళ్లీ అతను నోరెత్తలేదుట. ఈ విషయం మార్థా నాతో తరవాతెప్పుడో చెప్పింది. కోపంతో నా పిడికిళ్లు బిగుసుకున్నాయి. వాణ్ణి సుబ్బరంగా ఉతికెయ్యాలని అనుకున్నాను. నాకోపం చూసి మార్థా నాకు చక్కిలిగింతలు పెడుతూ, నోఫైట్... నో డ్యుయెల్! యూ ఎడ్మియర్ టు గాంధీ కల్చర్! అయామ్ యూర్స్ అండ్ యూర్స్ ఓన్లీ (నువ్వు వాడితో యుద్ధం సిద్ధం చెయొద్దు. గాంధీ మార్గాన వెళ్లు! నేను నీదాన్ని, పూర్తిగా నీదాన్నే) అంది.

కానీ అవకూడనిది అయేపోయింది. నేను ఒక రోజు వీధి మొగలో మార్థాకోసం ఎదురుచూస్తూ నించున్నాను.కానీ మార్థా రాలేదు. ఆమె అపార్ట్‌మెంట్‌కి వెళ్లాను. అక్కడ కూడా ఆమె కనిపించలేదు. ఆఫీసుకీ రాలేదన్నారు. పదిరోజుల పాటు ఊరంతా ఆమెకోసం గాలించాను. లంచ్ చెయ్యటానికెళ్లినప్పుడల్లా ఆ మేనేజర్ మొహంలో కుతూహలం, విసుగూ కనిపించేవి.

ఇక నిరాశ చెంది, పదిహేను రోజులు ఆఫీసుకి సెలవు పెట్టి ఫ్రాన్స్, జర్మనీ దేశాలు తిరిగి చూడటానికి వెళ్లిపోయాను. అక్కడి ఆడవాళ్లు ఒడ్డూ పొడుగూ ఉండి ఎప్పుడూ సెంట్లు పూసుకుని ఉండేవారు. వాళ్లని చూస్తే నా ఒళ్లంతా కంపరమెత్తి పోయేది. వెనక్కి వచ్చాక కూడా మార్థా జ్ఞాపకాలు నన్ను తెగ చుట్టుముట్టసాగాయి. తలొంచుకుని సందులో నడుస్తూ వుంటే ఒక ఫుట్‌బాల్ వచ్చి వీపుకి తగిలింది. చాలా మంది కుర్రాళ్లు భయంతో ఆట ఆపేసి నిలబడిపోయారు. నా మొహం గంభీరంగా ఉండటం చూసి మరింత బెదిరిపోయారు. ఎంత దుఃఖంలో ఉన్నా కూడా, వాళ్ల భయం పోగొట్టటానికి నేను చిరునవ్వు నవ్వాలని అనుకున్నాను.

రెస్టారెంటులోకి అడుగుపెట్టగానే అక్కడ కూడా ఒక పెద్ద ప్రమాదం నాకోసం ఎదురుచూస్తూ ఉంటుందని నేననుకోలేదు. మేనేజర్ గదికి గాజు తలుపులున్నాయి. లోపలికి అడుగుపెట్టానో, లేదో ఆ తలుపుల్లోంచి నాకు మార్థా కనిపించింది. బాగా అలంకరించుకుంది, కానీ ఎంత పౌడరద్దినప్పటికీ, మొహం పాలిపోయే ఉంది. ఆరోజు కూడా నాకు మోదుగు పూలు గుర్తొచ్చాయి. హడావిడిగా లోపలికెళ్లారు. మార్థాని గాఢాలింగనం చేసుకోవాలన్న కోరిక తప్ప ఇంకేమీ తోచలేదు. కానీ మేనేజర్ నాకడ్డం వచ్చాడు.

"ఎక్కడికెళ్లారు, మిస్టర్ కోహ్లీ? మేమిద్దరం మా పెళ్లికి మిమ్మల్ని ఆహ్వానించటానికి మీ ఇంటికి

వెళ్లాం," అన్నాడు.

ఇంతలో ఎవరో పిలిస్తే ఆ మేనేజర్ వెళ్లాడు. నా కళ్లు మంటలు పుట్టాయి. మార్థాని తనివితీరా తిట్టా లనిపించింది.

కానీ వెక్కిళ్లు పెడుతూ మార్థా చెప్పిన కథ విన్నాక నా కోపమంతా ఆవిరైపోయింది. నోట మాట రాలేదు. కొందరు రౌడీలు ఆమెని ఎత్తుకుపోయారుట. ప్రతి రోజూ ఆమెని బలాత్కరించారుట. అంతలో ఎవరో పోలీసులకి చెప్పారుట. వాళ్లామెని నిర్జన ప్రదేశంలో బంధించి ఉంచడం వల్ల అంతకన్న త్వరగా ఎవరికీ తెలీలేదు. పోలీసులొచ్చి ఆమెని విడిపించారు.

"నేను చచ్చిపోదామనుకున్నాను, కానీ మేనేజర్ నన్ను చావనివ్వలేదు," అని చెప్పింది మార్థా.

"నాకోసం ఎదురుచూడలేదేం?" నేనే ఆవేశంగా అడిగాను.

జాలిగా చిరునవ్వు నవ్వుతూ, "ఇండియన్లకి వర్జినిటీ విషయంలో చాలా పట్టింపు ఉంటుందని విన్నాను," అందామె.

నా గుండెల్లోకి ఎవరో కత్తితో పొడిచినంత బాధ కలిగింది. నేనలాంటివాణ్ణి కాదని చెప్పాలని అను కున్నాను. కానీ చెప్పి మాత్రం ఏం లాభం? మార్థా ఇప్పుడు ఇంకొకరి సొత్తు. ఆమె నాకోసం ఎదురు చూడనేలేదు.

ఉన్నట్టుండి, మా కంపార్ట్‌మెంట్ తలుపు చప్పుడయింది. యువకుడు తలుపు తీశాడు. వెయిటర్ రాత్రి భోజనం ప్లేట్లలో తెచ్చిపెట్టి వెళ్లాడు. ఆ యువకుడు బెర్త్ మీద న్యూస్ పేపర్ పరిచి నా ప్లేటూ, తన ప్లేటూ దానిమీద పెట్టాడు. అతని మంచితనం చూసి కొద్దిగా చలించాను.

రొట్టె నములుతూ అతను, "ఢిల్లీ కెళ్తున్నారా?" అని అడిగాడు.

"అవునండీ," అని టూకీగా జవాబు చెప్పాను.

"మేం ఆగ్రాలో దిగిపోతాం," నీళ్లు ఒక గుక్క తాగి అన్నాడు.

ఇక నా కుతూహలాన్ని పట్టలేకపోయాను. "ఆమె మీ భార్యా?" అని అడిగాను.

"కాదండీ!" అని నోట్లో రొట్టె పెట్టేసుకున్నాడు.

ఇక లాభం లేదని, "చెల్లెలా?" అని అడిగాను. అతను తల అడ్డంగా ఆడించాడు. ఆ తర్వాత అతను ఏమీ చెప్పకపోటంతో నాకు ఇంకేమనాలో తోచలేదు. రైలు ఒక స్టేషన్‌లో ఆగింది. దీపాల వెలుతురూ, బైటి కోలాహలంతో మా దృష్టి మరలింది.

భోజనం తరవాత అతను నాకు వక్కపొడీ, కల కండ ముక్కలూ ఇచ్చాడు. పెట్టెలో 'అపరిచితులు ఇచ్చే తినుబండారాలన ) తినకండి' అని రాసి ఉన్న ప్పటికీ, నేను దాన్ని తీసుకున్నాను. .

మళ్లీ బండి కదిలింది. పడుకున్న యువతి తన కాలిని కొద్దిగా కదిపింది. యువకుడు సిగ్గుపడుతూ, నన్ను కాసేపు బైటికెళ్లమని కోరాడు. బహుశా బెడ్‌పాన్ పెట్టాలేమో అనుకున్నాను. ఆ కారిడార్లో నిలబడి వాళ్లిద్దరికీ బంధుత్వం ఏమిటా అని ఆలోచనలో పడ్డాను. భార్యకాదు, చెల్లెలు కాదు, మరింకెవరై ఉంటారు? ఎవరైనా చావు బతుకుల్లో న్న ఒకమ్మా యిని అపరిచితుడితో రైల్లో పంపిస్తారా? కొంతసేపటికి అతను నన్ను లోపలికి రమ్మన్నాడు. ఈలోపల అతను తన పక్క కింది బెర్త్ మీద పరిచేసుకున్నాడు. నా హోల్డాలు పై బెర్త్ మీదకి తనే ఎక్కించాడు. అందుకు నేనతనికి ధన్యవాదాలు తెలిపాను.

నేను నా పక్క పరుచుకోబోయేంతలో అతను సిగరెట్ వెలిగించి, "ఇంకా తొమ్మిదే అయింది.. కావాలంటే కాసేపు ఇలా నాపక్కన కూర్చోండి," అన్నాడు.

తను కిటికీ పక్కకి జరిగి పెద్ద లైటు ఆఫ్ చేసేసి నీలం బల్బు స్విచ్చి వేశాడు. ఉన్నట్టుండి పాలిపోయిన ఆ యువతి మొహం నీలంకాంతిలో పచ్చగా కనిపించ సాగింది.

